తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | పేజీలు : 23

తెలంగాణ రాజకీయాల్లో ఏం జరుగుతోంది? అధికార పార్టీని బీఆర్ఎస్ ఎదుర్కోలేక పోతుందా? బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతుందా? కేడర్‌తోపాటు నేతలూ డీలా పడుతున్నారా? బోలెడు సమస్యలతో సతమతమవుతున్న పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందా? ప్రజా సమస్యలను పక్కన పెట్టేసిందా? అవుననే సంకేతాలు కొన్ని వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది.గడిచిన పదేళ్లు బీఆర్ఎస్‌కు స్వర్ణయుగం. కొత్తగా రాష్ట్రం ఏర్పడడం, ఆ తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. పదేళ్ల తర్వాత తొలిసారి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. అపోజిషన్ అంటే.. అధికార పార్టీని నిలదీయడానికి సరైన అవకాశం ఉంటుంది. కానీ, ఆ పాత్రకు కారు పార్టీ దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

# ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ



**హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో ఏం జరుగుతోంది? అధికార పార్టీని బీఆర్ఎస్ ఎదుర్కోలేక పోతుందా? బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతుందా? కేడర్‌తోపాటు నేతలూ డీలా పడుతున్నారా? బోలెడు సమస్యలతో సతమతమవుతున్న పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందా? ప్రజా సమస్యలను పక్కన పెట్టేసిందా? అవుననే సంకేతాలు కొన్ని వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది.గడిచిన పదేళ్లు బీఆర్ఎస్‌కు స్వర్ణయుగం. కొత్తగా రాష్ట్రం ఏర్పడడం, ఆ తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. పదేళ్ల తర్వాత తొలిసారి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. అపోజిషన్ అంటే.. అధికార పార్టీని నిలదీయడానికి సరైన అవకాశం ఉంటుంది. కానీ, ఆ పాత్రకు కారు పార్టీ దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ ఎత్తులను పసిగట్ట లేకపోతోంది. ప్రతీరోజూ ఆ పార్టీ నేతలు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నా.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేకపోతోంది. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు, చివరకు ఆ పార్టీలోని కీలక నేతలు సైతం ఇదే విధంగా వ్యవహరిస్తున్నట్లు కొన్నివర్గాల ప్రజలు బలంగా నమ్ముతున్నారు.ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతీ కార్యక్రమం సరిగా జరుగుతుందా, లేదా అన్నదానిపై ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. కొద్ది రోజులుగా కారు పార్టీలో జరుగుతున్న - మిగతా2లో

# రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు



**హైదరాబాద్**

హైదరాబాద్ మహానగరంలో అవినీతి, నేరాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. అక్రమ రీతిలో సంపాదనలు, అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. పాతబస్తీలో ఫైనాన్సర్ వేధింపులు తాళలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన గతంలో ఎన్నో చోటు చేసుకున్నాయి. తాజాగా పాతబస్తీలోని బహదూర్ పురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ ఘటన ప్రస్తుతం ఏకంగా పోలీస్ వ్యవస్థకే - మిగతా2లో

# ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ

-మొదటిపేజీ తరువాయి

పరిణామాలే ఇందుకు ఉదాహరణ. కారులో శాశ్వతంగా షెడ్‌కి వెళ్లిందని, ఇక రాదని ఒకానొక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బహుశా అదే కంటిన్యూ అవుతున్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ లేవనెత్తిన ప్రతీ అంశాన్ని బురద జల్లడం చేసే ప్రయత్నంలో నిగమ్నమైంది. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కనిపించలేదు. మా పథకాలను తొలగించారంటూ చీటికి మాటికీ చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది.మొన్నటికి మొన్న రైతుల రుణమాఫీ గురించి విపక్ష నేతల ఆరోపణలు కేవలం మీడియాకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత ఆ విషయాన్ని సైడున పెట్టేసింది కారు పార్టీ. ఈలోగా గులాబీ పార్టీలో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. దాని దెబ్బకు కారు రెండు ముక్కలైంది. ఆ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు హైదరాబాద్‌లో శాంతి భద్రతల వ్యవహారాన్ని ప్రస్తావించి ప్రజల్లో ఆ పార్టీ మరింత చులనైపోయింది.సెక్రటేరియేట్‌లో సీఎం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటలయుద్ధం సాగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు ఎత్తారు. తాము అధికారంలోకి వస్తే రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామంటూ కేడర్‌ను ఉత్తేజపరిచే మాటలు తప్పితే, సరిగా ప్రతిపక్ష పాత్ర పోషించలేదన్నది కొందరి వాదన.రాజు బలహీనపడితే.. సామంత రాజులు రెచ్చిపోతారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో అదే జరుగుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఆ పార్టీకున్న 38 మంది ఎమ్మెల్యేలు.. ఇప్పటికే కొందరు మిగతా పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారు. పైగా నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికి తోడు అరికెపూడి గాంధీ-కౌశిక్‌రెడ్డి వ్యవహారం ఆ పార్టీలో ముసలం రేపింది. గట్టిగా మాట్లాడే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు సైతం నోరు మెదపలేదని పరిస్థితి నెలకొంది. గట్టిగా మాట్లాడితే తమ కుర్చీ కిందకు నీళ్లు వస్తాయని భావిస్తున్నారు.కొద్ది రోజులుగా ఏ ఒక్కరూ ఎమ్మెల్యేలు బయటకు వచ్చి ప్రజా సమస్యల గురించి మాట్లాడిన సందర్భం లేదు. ఆ పార్టీ వ్యవహారాలకు నేతలు దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్.. పేరుకే జాతీయ పార్టీ.. కనీసం ప్రాంతీయ పార్టీ మాదిరిగా వ్యవహరించ లేదన్నది కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నమాట. రాబోయే రోజుల్లో ఆ పార్టీలో ఇంకెన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# అందినకాడికి దోచుకున్న బీఆర్ఎస్ నేతలు

మిర్యాలగూడ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజలు హర్షించే విధంగా ప్రజా పరిపాలన కొనసాగుతుందని. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. పదేళ్లు సచివాలయానికి రాని చరిత్ర కేసీఆర్ ది అయితే.. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే చరిత్ర రేవంత్ రెడ్డి అని అన్నారు.కేటీఆర్ అనే ఒక బచ్చ ,ఆరోగ్యం సరిగా లేక మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, అధికారంలోకి వస్తాం.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తరలిస్తామని పగటి కలలు కంటున్నాడని తెలిపారు. అభివృద్ధి పేరుతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందన్నారు అపార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు అందిన కాడికి దోచుకున్నారని విమర్శించారు. 60 ఏళ్ల క్రితం తాము కట్టిన నాగార్జునసాగర్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని 9వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం దుస్థితే బీఆర్ఎస్ ప్రభుత్వ దోపిడీకి నిదర్శనం అన్నారు. నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేత పై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని



వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని.. అయినా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై కోర్టును ఆశ్రయించింది వాళ్లే కానీ తాము కాదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం నాలుగేళ్లు వెనక్కి వెళ్లిందని, తాము అధికారంలోకి రాగానే నిధుల విడుదల పర్యావరణ అనుమతుల క్లియరెన్స్ సాధించమన్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయన్నారు.
ముందుగా.. నార్కట్ పల్లి అద్దంకి రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నాలుగు అండర్ పాస్ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిర్యాలగూడ రైస్ మిల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని వరద బాధితులకు 30 టన్నుల బియ్యాన్ని సహాయంగా పంపడం జరిగింది.

# రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పాతబస్తీలో వడ్డీ వ్యాపారాలు రెచ్చిపోతున్నారు. మొన్నటివరకు ప్రశాంతంగా ఉన్న వడ్డీ వ్యాపారులు తాజాగా మరోసారి వేధింపులతో తెరపైకి వస్తున్నారు. అవసరాల నిమిత్తం అప్పు కోసం వచ్చిన వారి నుంచి అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారు. అప్పు చెల్లించడంలో ఆలస్యమైతే దాడులకు దిగుతున్నారు. ఇలా అవసరం నిమిత్తం రౌడీషీటర్లు, పహిల్వాన్ల వద్ద అప్పు తీసుకుని జీవితాంతం చక్రవడ్డీ కడుతూనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఉన్నాయి. రౌడీ షీటర్ల వేధింపులు తాళలేక ఎందరో మహిళలు తమ పరువుని కూడా తాకట్టు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే వడ్డీ కట్టలేదని ఏకంగా మహిళలని తీసుకెళ్లిపోయినా దౌర్భాగ్య పరిస్థితులు కూడా పాతబస్తీలో జరిగాయి. హైదరాబాద్ నగరంలో వడ్డీ వ్యాపారస్తులు అందరూ ఒక పద్ధతిని అనుసరిస్తారు. అవసరంలో ఉండి తమ వద్దకు వచ్చినవారికి డబ్బులు అప్పుగా ఇచ్చి రూ.2 నుంచి రూ.4.. లేదా కొందరు ఏకంగా రూ.10 వడ్డీ వసూలు చేస్తుంటారు. తాజా ఇలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది.పాతబస్తీలో నివసించే రహ్మతుల్లా అనే వ్యక్తి వడ్డీ వ్యాపారుల వద్ద రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు గాను ప్రతి 15 రోజులకు ఒకసారి 50 వేలు తిరిగి చెల్లించేలా.. ఈ లెక్కన మూడు నెలల్లో పూర్తి డబ్బును చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాడు. ఇదే పద్ధతిని అనుసరిస్తూ తాను సమయానికి డబ్బు కూడా చెల్లిస్తున్నట్లుగా కూడా బాధితుడు చెప్పుకొచ్చాడు. కానీ, డబ్బులు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని, మరో మూడు నెలలు ఇదే విధంగా రూ.50 వేలు చెల్లించాలని, ఒప్పుకొని పక్షంలో తనపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను 5 గంటలకు ఇంటి నుంచి తీసుకెళ్లి 9.50 వరకు చిత్రహింసలు పెట్టారని వాపోయాడు.అనంతరం తన అన్నను కూడా ఆ ఘటన స్థలానికి రప్పించి మాట్లాడారని తెలిపాడు. ఇష్టం వచ్చిన రీతిలో తమపై దాడికి పాల్పడ్డారని, తన కుటుంబ సభ్యులను కూడా చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిపాడు. తన చేతులు, ముక్కు, తల భాగంలో తీవ్రంగా కొట్టారని.. పెదవి చిట్లి రక్తం వచ్చేలా తీవ్రంగా దాడి చేశారని చెప్పుకొచ్చాడు. ఈ ఘటనతో తాను తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నానని, తాను మిగతా వేరే సమస్యలతో కూడా సతమతం అవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇదే విషయమై బహదూర్ పురా పోలీసులకు ఫిర్యాదు చేశానని.. ఎలాగైనా ఈ సమస్య నుంచి తనను బయటపడేసి పోలీసులే తనకు సరైన న్యాయం చేయాలని వేడుకున్నాడు

# అద్వాన్నంగా మారుతున్న గురుకులాలు

**దేవరకొండ :** మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తప్పిపోవడం పట్ల బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ముగ్గురు విద్యార్థులను సురక్షితంగా తీసుకొచ్చి తల్లితండ్రులకు అప్పగించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు అద్వానంగా మారుతున్నాయి. కలుషిత ఆహారం తిని విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు,ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి వుంది. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి,విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివి. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టాలి. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్రోహులను వెంటనే సస్పెండ్ చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న వ్యక్తులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా ఆగంరెడ్డి, కొమ్మురవి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అనేక ఉన్నత పదవులు అనుభవించిన ఎనమల్ల సుధాకర్, వేముల్ల సత్యనారాయణ రెడ్డి, మాసాన్ పల్లి లింగాజీ అనే వ్యక్తులు పార్టీకి ద్రోహం చేస్తూ ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కై ఇంటి దొంగ ప్రాణగండం లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా ఈనెల 17న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తుండగా వేదికపై ఉన్న జనగామ నియోజకవర్గ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డిని కిందికి దిగాలని ఆ ముగ్గురు వ్యక్తులు అల్లర్లు సృష్టించి పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని ఇలాంటి పార్టీ ద్రోహులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఇటీవల చేర్యాల పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ఏకగ్రీవంగా తీర్మానించి తీర్మానాన్ని అధిష్టానానికి అందజేశామని తెలిపారు. వెంటనే అధిష్టానం జోక్యం చేసుకొని వారిని క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం నిత్యం పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న మచ్చలేని నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, ముస్త్యాల తార యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్లు తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ వెలుగల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేషం, రాంపూర్ మాజీ సర్పంచ్ రంగు శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు అందె నాని బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. జహురుద్దీన్, ఎండి. ఖాజా, మామిడాల నాగరాజు, పోతుగంటి ప్రసాద్, బండి శ్రీనివాస్, తుమ్మలపల్లి శ్రీనివాస్, కాటం శ్రీనివాస్, వెలుగల దుర్గయ్య,పచ్చిమడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు పై నుంచి పడి వ్యక్తి మృతి



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

చెట్టుకొమ్మలతో డ్యాన్స్ చేయాలనుకుని చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన కొండపాక మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కొండపాకకు చెందిన మంచాల నర్సింలు (50) అనే వ్యక్తి బుధవారం రాత్రి వినాయకుడి నిమజ్జనం ఊరేగింపులో డాన్స్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఊరేగింపు యూనియన్ బ్యాంక్ వద్దకు చేరుకోగానే పక్కనే ఉన్న వేప చెట్టు కొమ్మలు పట్టుకొని డాన్స్ చేయాలనుకుని కొమ్మలు తెంపడానికి చెట్టు ఎక్కాడు. చెట్టు కొమ్మ విరిగి కింద పడడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు. ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికత్స చేపించి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే వ్యక్తి మరణించినట్లు వైద్యులు తెలిపారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# త్వరలోనే అర్హులు అందరికీ అన్ని పథకాలు

**-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో పట్టణంలోని 9వ వార్డులో ఆర్పీలతో కలిసి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను కాలనీ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇస్తే వెనక్కి తగ్గదని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలకు అందించినట్లు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు. అర్హులు ఎవరైనా సరే పార్టీలకు అతీతంగా పథకాలను అందజేస్తామని అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కార్యకర్తలకు అన్ని పథకాలు అందించలేదని తామే ముందుండి వెళ్ళిన ప్రజలకు అందజేస్తున్నాం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఖచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేసినామని అరులైన అందరికీ పథకాలు అంది ఇస్తామని అన్నారు. ఎవరికైనా అర్హులుగా ఉండి ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మతతత్వ పార్టీని కేంద్రం నుండి గద్దె దింపుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజెపి పార్టీలో కోలుకోవడం కష్టమేనని అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు అరులైన వారు అందరూ మళ్లీ అప్లై చేసుకోవాలని అన్నారు.




# క్రీడలతో పాటు విద్యలో రాణించాలి



జగదేవపూర్, సెప్టెంబర్19(ప్రజాజ్యోతి)

విద్యార్థులు అటు చదువులో ఇటు క్రీడల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల పోటీలు ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరేసి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడ పోటీలో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. అటు విద్యల రాణిస్తూ ఇటు క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అండర్– 14, అండర్ 17 బాలబాలికలకు క్రీడలు నిర్వహించారు. మొదటిరోజు బాలురలకు క్రీడలు పోటీలు నిర్వహించారు. శుక్రవారం బాలికలకు క్రీడలు నిర్వహించి ప్రతిభ చాడిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, మండల నోడల్ అధికారి మాధవరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, అనసూయ, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, టి పి టి ఎఫ్ అధ్యక్షులు సత్తయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు రాజనర్సయ్య, పీఈటీలు ఎల్లేశ్వర్ రావు, రాజిరెడ్డి, నరేష్, చారి, కవిత, మాజీ ప్రజాప్రతినిధులు దయానంద్ రెడ్డి, బిక్షపతి, బాలకృష్ణరెడ్డి, రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సంగునూర్ ప్రజాజ్యోతి :

ఖానాపూర్ గ్రామానికి చెందిన బండి మల్లేశం కుమారుడు రీత్విక్ కుమార్ కు గత కొన్ని రోజుల క్రితం చెయ్యి కి హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ శస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 41 వేల రూపాయలు మంజూరు కాగా అట్టి చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవులపల్లి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ లు లబ్ధిదారునికి అందజేశారు. లబ్ధిదారుడు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గాండ్ల రమేష్ యూత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్ రమేష్. ప్రవీణ్ జైపాల్ రెడ్డి రాగుల కానుకయ్య రాములు ఆవుల నాగరాజు సురేష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్లబండిపై గణపయ్య



జగదేవపూర్, సెప్టెంబర్19(ప్రజాజ్యోతి)

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో నిమజ్జనం చేశారు. జంగారెడ్డిపల్లి గ్రామంలో గణపతిని ఎడ్ల బండిపై ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. జగదేవపూర్ లో లైటింగ్ తో పాటు వివిధ వేషాదరణలతో నృత్యాలు చేయడం అందరిని ఆకట్టుకుంది. తిగుల్ గ్రామంలో రాధాకృష్ణ స్టార్ యూత్ ఆధ్వర్యంలో డోన్ కెమెరాతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

# సంఘటితంగా సమస్యలు పరిష్కరించుకుంటాం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

తామంతా సంఘటితంగా ఏర్పడి సమస్యలు పరిష్కరించుకోవడానికి సంఘంగా ఏర్పాటు అయ్యామని రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు గుర్రప్పగారి రాజులు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లాకు చెందిన రాజులు ఎన్నిక కావడం అభినందించే దగ్గ విషయం అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. రిటైర్డ్ అయిన తమకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి సాధన కోసం సంఘటితంగా పోరాటం చేస్తామన్నారు. సిద్దిపేటలో రిటైర్డ్ ఆఫీసర్స్ యూనియన్ గతంలోని ఏర్పాటు చేశామని యూనియన్ కార్యాలయం నిర్మాణానికి గత ప్రభుత్వం సిద్దిపేటలో స్థలం కూడా కేటాయించిందని గుర్తు చేశారు. కొద్దిరోజుల్లో యూనియన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని కార్యచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరారెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి నసీరుద్దీన్, ఎస్. ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీలు గౌస్ పాషా, రామారావు, కోశాధికారి కె. విశ్వనాథం, సభ్యులు వెంకట రెడ్డి, చంద్రయ్య, ఇంద్రసేనా రెడ్డి, పద్మయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారు ఆరీఫాను పరామర్శించిన నేతలు

-మేకల కనకయ్య -భాస్కర్



మర్కూక్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి )

మర్కూక్ మండల తహశీల్దారు గా పనిచేస్తున్న ఆరీఫా తల్లి ఇటీవల ఆకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ పాములపర్తి మార్కూక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చాంగారి భాస్కర్ గురువారం మహబూబాబాద్ జిల్లా గార్ల గ్రామానికి వెళ్లి తహశీల్దారు ఆరీఫా ను పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దారు తండ్రి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# నేటి నుండి రాయపోల్ మండల ఎస్జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు



-క్రీడా ప్రాంగణాలు సిద్ధం చేస్తున్న దృశ్యం
-క్రీడ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం
-మండల విద్యాధికారి నర్సమ్మ

రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి:

రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోఈ నెల 20.21 తేదీల్లో అండర్ 14 అండర్ 17 బాలుర,బాలికల మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి బండి




నర్సమ్మ గురువారం పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేసినట్లు పేటి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో వాలీబాల్,కబడ్డీ,ఖోఖో క్రీడలు నిర్వహిస్తారని మండల పరిధిలోని విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు.ఈ మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడానికి పంపిస్తామన్నారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పీఈటీలు కృషి చేయాలని ఎంఈఓ బండి నర్సమ్మ పేర్కొన్నారు.

# గజ్వేల్ చేగుంట వెళ్లే బస్సు రామారం రోడ్డు లో దిగబడాలతో తప్పిన ప్రమాదం

రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి

గజ్వేల్ -చేగుంట రోడ్డు మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. గురువారం సాయంత్రం గజ్వేల్ నుంచి చేగుంట వైపు వెళ్తున్న కాలేజీ విద్యార్థుల బస్సు ప్రమాదవశాత్తు రాయపోల్ మండలం రామారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న రోడ్డుపై దిగబడింది. గొల్లపల్లి,రామారం,సయ్యద్ నగర్,ఇందుప్రియాల్ గ్రామాల విద్యార్థులు గజ్వేల్ కి వెళ్లి చదువుకోవడానికి గతంలో తిరిగే గజ్వేల్- చేగుంట బస్సు పునరుద్ధరించాలన కొద్దిరోజుల క్రితం ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు స్పందించిన పోలీస్ అధికారుల చొరవతో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ శర్మ, తొగుట సీఐ షేక్ లతీఫ్ గజ్వేల్- చేగుంట రోడ్డు మార్గాన్ని పరిశీలించి సదర్ కాంట్రాక్టర్, గ్రామస్తులతో మాట్లాడి బస్సు నడపడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసి గజ్వేల్ -చేగుంట మార్గంలో నడిపే బస్సును పునరుద్ధరించారు. అయితే ఈ మార్గంలో ఒకే బస్సు తిరగడంతో గొల్లపల్లి వరకే సుమారు 100 మంది వరకు విద్యార్థులు ప్రయాణించడంతో బస్సులో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదనంగా బస్సు నడపాలని ఆయా గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ కేవలం ఒకే బస్సును నడపడంతో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే రోడ్డు




నిర్మాణ పనులు కాంట్రాక్టులు సకాలంలో పనులు పూర్తి చేయాలని, అలాగే గొల్లపల్లి గ్రామం వరకు లేదా చేగుంట వరకు అదనపు బస్సులను నడపాలని గ్రామస్తులు, విద్యార్థులు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

# ఓటర్ లిస్ట్ పై పార్టీల నాయకుల తో సమావేశం నిర్వహించిన

-రాయపోల్ ఎంపీడీవో బాలయ్య

రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయపోల్ మండల స్థాయిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని రాయపోల్ మండల బాలయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల వ్యాప్తంగా గ్రామాలలో వార్డుల ప్రకారం ముసాయిదా ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, గ్రామ ప్రజలు వారి వారి ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా పంచాయతీ కార్యదర్శులకు కానీ గ్రామ బిఎల్వోలకు కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటన నోటీసు బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ జాబితా సవరణలకు సెప్టెంబర్ 21 వరకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు, మండల ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల ఎంపీవో శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి

భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ జ్ఞానశిలి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని గురువారం నాడు ఒక ప్రకటనలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మెదక్ జిల్లా శివంపేట్ మండల్ కొంతాన్ పల్లిలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేయటమంటేనే దళిత వ్యతిరేకుల పిరికిపంద చర్య తప్ప మరొకటి కాదన్నారు.78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇలాంటివి జరగటం అంబేద్కర్ బావాజాలన్ని అర్థం చేసుకొని సన్యాసులు చేసే పని తప్ప ఇంకొకటి కాదన్నారు.అంబేద్కర్ ఒక కులానికో,మాతానికో నాయకుడు కాదు సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పనిచేసిన గొప్పనాయకుని విగ్రహన్ని కూల్చితే రెట్టింపు స్థాయిలో అయన బావాజాలం ప్రజల్లో కెలుతుందన్నారు.ప్రభుత్వ యంత్రాంగం నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడవల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రంగం మిదనే ఉన్నదన్నారు.రాష్ట్రం లో దళితుల పై రొజుకొ దగ్గర దాడులు,హత్య




లు,అత్యచారాలు జరుగుతున్నాయి.చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించి,పౌరహక్కుల దినోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా అవగాహన కొంతమెరకు వచ్చి ఇటువంటి ఘటనలు తక్కువ జరిగే అవకాశమున్నదన్నారు. ఈ కార్యక్రమం దళిత నాయకులు చంద్రం పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని విజయవంతం చేద్దాం

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత**

హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):

ఈనెల 21న నిర్వహించనున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని విజయవంతం చేద్దాం అని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు సామాజిక ప్రజా సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. హైదరాబాదులోని జలదృశ్యంలో వారి బాపూజీ విగ్రహానికి ఘనమైన నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ మాకు ఆత్మీయులని, తెలంగాణ ఉద్యమానికి బాపూజీ ఆధ్యులు అని, బాపూజీ త్యాగానికి తెలంగాణ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. నేటి యువత బాపూజీని ఆదర్శం తీసుకోవాలని ఆయన ఉద్యమ స్ఫూర్తిని పొందాలని పేర్కొన్నారు. బాపూజీ 1915 సెప్టెంబర్ 27న వాంకిడి గ్రామములో జన్మించారని మూడు తరాల ఉద్యమ యోధుడిని మంత్రి పదవిని తెలంగాణ కోసం తృణప్రాయంగా విడిచిపెట్టిన మహానుభావుడని వ కొనియాడారు. స్వతంత్ర సంగ్రామ ఉద్యమంలో మాత్మ గాంధీ, మహనీయులతో పోరాటం చేసిన చరిత్ర బాపూజీ దిగా పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బాపూజీ 98 సంవత్సరాలు ఉన్నప్పటికీ కూడా ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర దీక్ష నేటి యువత మరవబోదని అన్నారు. ఆ మహానుభావుని ఈనెల 21న జరుగుతున్న వర్ధంతి కార్యక్రమంలో బాపూజీ అభిమానులు, తెలంగాణ వాదులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు.



# రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

**-రైతులకు పెట్టుబడి సహాయం అందజేయాలి**

**-రాయపోల్ బిఆర్ఎస్ పార్టీ మండలఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ**

రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి

రైతు రుణమాఫీ తో పాటు ఆరు గ్యారెంటీల తోపాటు రైతు పెట్టుబడి సాయం అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అన్నారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులసమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం పాకులాడడం తప్ప పేదలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ స్వరాష్ట్రం కోసం సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహన్ని పెట్టాల్సింది పోయి తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహన్ని పెట్టడం తెలంగాణ ప్రజల



ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని అధికారంలో ఉన్నామని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల సంక్షేమ లక్ష్యంగా ఆరు గ్యారెంటీ అమలు చేసి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి పెట్టుబడి సహాయం అందించి ఆదుకోవాలని సత్యనారాయణ అన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

**-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన**

**-పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారి**

జహీరాబాద్, సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండలంలోని కుప్పానగర్, మచునూర్ గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి కలిసి పర్యటించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పత్తి మరియు కంది పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తి : ముంపుకి గురైన పంట త్వరగా కోలుకోవ డానికి ఏకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలి అని తెలిపారు. ఎరువులు వేయడం సాధ్యం కాకపోతే 19-19-19 లేదా మల్టీ-కె 10 గ్రా. లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారీ చేసుకొవాలి అని తెలిపారు. నేల ద్వారా వ్యాప్తి చెందే వేరు కుళ్ళు (ఎండు తెగులు) నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మొక్క మొదల్లో నాజిల్ ద్వారా పోసుకో వాలి అని తెలిపారు. వర్షాలకు ఆకులు ఈనెల వెంట నల్లటి మచ్చలు ఏర్పడి క్రమంగా అవి రాలిపోతాయి. ఈ బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు కొరకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా.ం 0.1 గ్రా స్ట్రెప్టో సైక్లిన్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. కంది : కందిలో అధిక వర్షాలకు పైటోప్తారా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మొక్క మొదల్లో నాజిల్ ద్వారా పోసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, రమేష్ మరియు స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ కుమార్, బి.టి.యం చరణ్ రెడ్యతులు వీరన్న, శివ కుమార్, యాదగిరి, యేసప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం ప్రజావాణి

**-తాసిల్దార్ ఆంజనేయులు**

కొడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్19



మండల పరిధిలోని గ్రామాల ప్రజలు కొడిపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని కౌడిపల్లి తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి సమస్యలైన భూ సమస్యలను ఎలాంటి ఫిర్యాదులైన సమస్యలను గాను సామాజిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిష్కారం చేసేందుకు ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశామని కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు వివిధ గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు ఒకవేళ మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో కానీ సమస్యలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ రేట్ కార్యాలయంలో వెంటనే పరిష్కారం అందుతుందని పేర్కొన్నారు ప్రజావాణి కార్యక్రమానికి అన్ని వివిధ శాఖల అధికారులతో పాల్గొంటారని అన్నారు

# స్థానిక ఎన్నికలలో తెదేపా జెండా ఎగురేస్తాం

**-పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేశం గౌడ్**



**కోల్చారం (ప్రజాజ్యోతి )**

మండలం ఎంపీడీఓ కృష్ణ వేణి అధ్యక్షతన ఎన్నికల ఓటరు లిష్టు ముసాయిదా జాబితాపై మండలపరిషత్ కార్యాలయం లో గురువారం అఖిల పక్షం సమావెశపు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, సిపిఐ, చింతల సత్తయ్య, బిజెపి, టీడీపీ లు పార్టీ లు హాజరయ్యారు.ఈ సందర్బంగా (టీడీపీ ) మెదక్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎండబెట్ల మల్లేశం గౌడ్ మీడియా తో మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పక్షాన ఎంపీటీసీ, సర్పంచ్ లను అత్యధిక స్థానాలలో గెలిపిస్తామన్నారు. తెలుగు దేశం పార్టీ మండల ప్రధానకార్యదర్శి బోయిన్ మల్లేష్, ఉపాధ్యాయలు టీ . సత్యం, కోశాధికారి రామాస్వామి గౌడ్,మహిళా అధ్యక్షురాలు సువర్ణ,హరిక, నవనీత, లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులు అందజేయండి




**పాపన్నపేట,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

భూసమస్యల పరిష్కారానికై మండల లోని ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత పత్రములతో ధరఖాస్తులను స్థానిక తహశీల్దార్ కార్యాలయములో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అందజేయాలని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ గురువారం ఓక ప్రకటనలో తెలిపారు.సకాలంలో సంబంధిత సమస్యలను పరిష్కారిస్తామని అన్నారు.మండల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నాటి తెలంగాణ పోరాట ఫలితంగానే పేదలకు భూములు దక్కాయి

**-సిపిఎం ఆధ్వర్యంలో అనబెరి సింగిరెడ్డి విగ్రహం వద్ద ఘన నివాళులు**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రైతాంగ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం అయిందని ఆ పోరాట పలితంగానే పేదల చేతుల్లోకి భూములు వచ్చాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవలో భాగంగా పట్టణంలోని పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, అనభేరి ప్రభాకర్ రావు, బీమిరెడ్డి నరసింహారెడ్డి, షేక్ బందగి షోయబుల్లాఖాన్, రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరాటంలో పాల్గొనీ తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారని తెలిపారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారిందని దున్నేవాడికే భూమి దక్కాలని నినదించిందని అన్నారు. నిజాం రాచరిక నిరంకుశ పాలన మీద తిరుగుబాటు గా మారి పెత్తం దారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఉర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు. 4 వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారని 10 లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేశారన్నారు. అక్రమంగా తాకట్టులో ఉన్న భూమిని విముక్తి చేయడమే కాకుండా పశువుల పంపిణీ చేపట్టి పన్నుల వసూలను కూడా రద్దు చేశారని అన్నారు. వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచి మహిళను నిర్ణయాలలో భాగస్వాములను చేసి రుణపత్రాలను సైతం రద్దు చేసిన ప్రపంచ చారిత్రక పోరాటామని అన్నారు. జమీందారీ దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ రైతాంగ పోరాటంలో కుల పట్టింపులు కొట్టుకపోయి వివక్ష అంటరానితనం అంతమైందని అన్నారు. ప్రపంచ చరిత్రలో 5 సంవత్సరాల పాటు సాగిన సుదీర్ఘ మహోన్నత పోరాటం గురించి బిజెపి వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. రైతాంగ పోరాట దాటీకి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తి చేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని అణిచివేశారని లేకపోతే నిజాం రాచరికం కుప్పకూలేదన్నారు. ఈ మహోన్నత పోరాటంలో 4వేల మంది అమరత్వం పొందారని, వేలాది మంది కమ్యూనిస్టులు తమ జీవితాలను త్యాగం చేసారని ఇది ముమ్మాటికి తెలంగాణ విలీన దినమే గాని విమోచన విద్రోహ దినం కానే కాదని అన్నారు. నాటీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను బలపరిచి దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూ పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సీపీఎం మండల నాయకులు శివరాజ్, రాజు నాయక్, నాయకులు సమ్మయ్య, సంపతి, పోతిరెడ్డి రాజు, ఎల్లయ్య, స్రవంతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రత, స్వచ్ఛత పై విద్యార్థులకు అవగాహన

**-ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న**




**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల, బాలుర హై స్కూల్ లో స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం, వ్యాసరచన పోటీలు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ, ఎస్ హెచ్ ఎస్ ఆకారంతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ తల్లిదండ్రులను ఇంటి వద్ద తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని ప్లాస్టిక్ వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ తమ బాధ్యతగా వారంలో రెండు గంటలపాటు శ్రమదాన కార్యక్రమం చేయాలన్నారు. పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడానికి మీ వంతు కృషి చేయాలని అన్నారు. అనంతరం పట్టణ ప్రజలందరూ కూడా మీకు అవసరం లేనివి ఇతరులకు అవసరం పడేలా ఉండే విధంగా ఉన్న వస్తువులను (చెప్పులు, దుస్తులు, బొమ్మలు, పుస్తకాలు మొదలైనవి) ఆర్ ఆర్ ఆర్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న కేంద్రంలో ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపల్ వెంకటయ్య, వాసు దేవ రెడ్డి, మునిసిపల్ అధికారులు బాల ఎల్లం, శంకర్, రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, వార్డు ఆఫీసర్ శారద, మెప్మా ఆర్పీలు, స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ టీవీ హెపటైటిస్ వ్యాధులపై అవగాహన






**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సివి రామన్ పాఠశాలలో ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్**

హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ 2024 లో భాగంగా గురువారం హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, టీవీ హెపటైటిస్ వ్యాధులపై అవగాహన కల్పించడమే కాకుండా హ్యూమన్ వాల్యూస్, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ రేశవేన తిరుపతి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండి అపోహలు విడనాడి హెచ్ఐవి లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పౌరులు బాధ్యతలను తమ పాత్రను పోషించాలని దేశ భవిష్యత్తు యువత భుజ స్కందాలపై ఆధారపడి ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను సమాజంలో ఎలాంటి వివక్షత చూపవద్దని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఏఆర్.టి మందులు వాడడం వల్ల జీవిత కాలాన్ని పొడిగించు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి, సైన్స్ టీచర్ గుండు కిరణ్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాకు సహకరించాలి

**-గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి**

**-జిల్లా డిపిఓ యాదయ్య..**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.గురువారం నాడు, పెద్దశంకరంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసతో కలిసి డిపిఓ యాదయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఓ యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత గ్రామాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు.ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో వివిధ పార్టీ నాయకులు మధుసూదన్, నారా గౌడ్, పెర్మల్ గౌడ్, సుభాష్ గౌడ్, కోనం విట్టల్, ఆర్ ఎన్ సంతోష్, రాజన్ గౌడ్, రెవిన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు....

# పెద్ద శంకరంపేట్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆఖరి వినాయకుడు

**-ప్రియాంక కాలనీలో.. అంబరానంటిని సంబరాలు...**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి




పెద్ద శంకరంపేట మండలం లో ఉన్న పలు గ్రామాలతో పాటు ప్రియాంక కాలనీలో వినాయక నవరాత్రులు సంబరాలు అంబరాన్నంటాయి . వినాయకుడికి కాలనీలో ఉన్న యువకులు, మహిళలు, పిల్లలు,పెద్దలు, అందరు ఆటపాటలతో భజన భజంత్రీలతో వీడ్కోలు చెబుతూ తన తల్లి గంగమ్మ ఒడిలోకి పంపించారు. అలాగే వేలంపాటలో లడ్డు ప్రసాదాన్ని మొదటి లడ్డు విట్టల్ గౌడ్ రెండవ లడ్డు ఎర్ర శ్రీకాంత్ గౌడ్ గెలుచుకున్న వారికి శివాజి యూత్ ఆధ్వర్యంలో అందించారు... ఈ వినాయక వీడ్కోలు ఉత్సవాలలో పాల్గొన్న వారిలో . ప్రియాంక కాలనీలో ఉన్న శివాజీ యూత్ యువకులు, కాలనీ అభివృద్ధి కమిటీ బృందం. మరియు అధిక సంఖ్యలో మహిళలు. పిల్లలు,పెద్దలు పాల్గొన్నారు,...

# గ్యాస్ సబ్సిడీ బాండ్ లు పంపిణి



కొల్చారం (ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఏల్ పీజీ గ్యాస్ సిలెండర్ యొక్క రూ 500/- సబ్సిడీ బాండ్ పేపర్లను గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉదయం నుండి ఎంపిక చేయబడి వచ్చిన లబ్ధి దారులకు పంపిణి చేయడం జరుగుతుందని అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పణింద్ర కృష్ణ తెలియ జేశారు.కావున కార్యాలయం లో చూపబడిన లిస్ట్ నందు ఎంపిక అయిన లబ్ధి దారులు మాత్రమే వారి యొక్క ఎల్ పి జి గ్యాస్ బుక్ మరియు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జీరాక్సు తీసుకొని రాగలరని కోరారు .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ), లింగం. లబ్ధిదారులు మహిళలు తదితరులు ఉన్నారు.

# కూత వేటు దూరంలో దొంగల బీభత్సం




కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన కొల్చారంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో దొంగలు బుధవారం రాత్రి షటర్ తాళాలు పగులగొట్టి హల్ చల్ చేసి నగదును అపహరించారు. ఈ ఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పై ఉన్నటువంటి దుకాణ సముదాయాలలో శ్రీ వెంకటేశ్వర కమ్యూనికేషన్స్ మీసేవ శ్రీ దుర్గా భవాని మెడికల్ షాప్ లో బుధవారం రాత్రి షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు దుకాణదారులు ఉదయం వచ్చి చూసేసరికి దొంగతనం జరిగినట్టు గమనించి దుకాణంలోని సామాగ్రి పరిశీలించగా మీ సేవ కేంద్రంలో కౌంటర్ లో ఉన్న 11వేల రూపాయలు, మెడికల్ షాప్ కౌంటర్ లో ఉన్న చిల్లర 200 రూపాయలు మాత్రమే దొంగిలించబడినట్లు దుకాణదారులు వెల్లడించారు. దొంగతనంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దుకాణదారులు తెలిపారు.

# ఎడ్లబండిపై గణపయ్య



జగదేవపూర్, సెప్టెంబర్19(ప్రజాజ్యోతి)

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో నిమజ్జనం చేశారు. జంగారెడ్డిపల్లి గ్రామంలో గణపతిని ఎడ్ల బండిపై ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. జగదేవపూర్ లో లైటింగ్ తో పాటు వివిధ వేషాదరణలతో నృత్యాలు చేయడం అందరిని ఆకట్టుకుంది. తిగుల్ గ్రామంలో రాధాకృష్ణ స్టార్ యూత్ ఆధ్వర్యంలో డోన్ కెమెరాతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

# ముందస్తుగా బిఆర్ఎస్ నాయకుల అరెస్టు



సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గురువారం ప్రజా భవన్ ముట్టడికి వెళ్లనున్న బీఆర్ఎస్ నాయకులను సిర్గాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు పాటిల్ మాట్లాడుతూ... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావ్ పిలుపుమేరకు రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ప్రజా భవన్ ముట్టడికి వెళుతుండగా మమ్మల్ని వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పార్టీ నాయకులు యాదవరావు,రవీందర్ పాటిల్, రాజా గౌడ్, అంజగౌడ్, మైబుబ్, వాసిమ్, తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా బాధ్యునిగా కల్లూరి హనుమంతరావు నియామకం

శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19



సంగారెడ్డి జిల్లా బాధ్యునిగా నియమితులైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు,శివ్వంపేట మండలం ఎదులాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు వ్యాపారవేత్త అయినా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడికి అరుదైన గౌరవం దక్కింది,గురువారం నాడు సంగారెడ్డి జిల్లా బాధ్యునిగా నియమిస్తూ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ నియామక పత్రాన్ని కల్లూరు హనుమంతరావుకి అందజేయడం జరిగింది,ఈ విషయం తెలిసిన శివంపేట మండల ప్రజలు మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# బస్సులో రూ.4 లక్షలు50 వేలు చోరీ






-లబోదిబోమంటున్న బాధితులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19

బాన్సువాడ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులో రూ.4 లక్షల50 వేలు చోరీ అయిన సంఘటన కౌడిపల్లి లో గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. కామారెడ్డి జిల్లా గోపాల్ పేట్ కు చెందిన రెహనా బేగం షఫీ గోపాల్ పేట్ లో కొత్త ఇల్లు కొనుగోలు చేశారు. కొత్త ఇల్లుకు డబ్బులు బాకీ ఉండడంతో శుక్రవారం హైదరాబాద్ లోని షాపూర్ నగర్ లో తమ ఆడపడుచు వద్ద నుంచి రూ.4 లక్షలు 50 వేలు తీసుకువస్తున్నారు. తమ ముగ్గురి పిల్లలతో గురువారం బాన్సువాడ డిపోకు చెందిన బస్సులో లగేజ్ బ్యాగ్ లో ఒక కవర్లో డబ్బులు పెట్టుకుని సొంత గ్రామం గోపాల్ పేటకు ప్రయాణం చేస్తున్నారు. బస్సులో ఎక్కువ మంది ఉండడంతో సీటు దొరకక షాపూర్ నగర్ నుంచి నర్సాపూర్ వరకు నిల్చోనే ప్రయాణం చేశారు. నర్సాపూర్ రాగానే సీటు దొరకడంతో బ్యాగు పక్కనపెట్టి తమ పిల్లాడు ఏడుస్తుండడంతో కూర్చొని పాలు తాపుతుంది. ఈ క్రమంలో వెంకట్రావుపేట్ గేటు దాటిన తర్వాత తిరిగి లగేజ్ బ్యాగ్ ను చూస్తే సరికి కనిపించలేదు. దీంతో కంగుతిన్న బాధితులు కౌడిపల్లి బస్టాండ్ లో బస్సులు నిలిపివేసి బస్సులో ఉన్న ప్రయాణికులను చెక్ చేయగా ఎలాంటి నగదు దొరకలేదు. గుర్తుతెలియని దొంగలు నగదు చోరీ చేశారని భార్యాభర్తలు తమ చిన్న పిల్లలతో బస్టాండ్ లో కూర్చుని బోరున విలిపించారు. దీంతో బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు జనంతో గుమ్మిగూడారు.విషయం తెలుసుకున్న పోలీసులు బస్టాండ్ వద్దకు చేరుకొని నర్సాపూర్ నుంచి బస్సులో ప్రయాణించిన వ్యక్తులను సీసీ ఫుటేజీ ద్వారా గమనించి వ్యక్తుల వద్దకు వెళ్లి విచారిస్తున్నారు.

# క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్





చేగుంట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మండల నోడల్ ఆఫీసర్ నీరజ, అయిత పరంజ్యోతి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ క్రీడలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, విద్యార్థుల క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతుందని, క్రీడల వలన అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. మండల స్థాయి క్రీడలకు బహుమతులు అందజేసిన అయిత పరంజ్యోతి గారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,పి డీలు శారద, శంకర్, మంజులత,వెంకటేష్, పీఈటీలు శంకర్, నరేష్, వనిత, గిరిజ, ఆదర్శ పాఠశాల , క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లు చంద్రకళ, సుమతి ఉపాధ్యాయులు రావుల వెంకటేష్,మనోహర్ రావు, విఠల్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలో పోషణ మాసంలో మహిళలతో ప్రతిజ్ఞ

సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం అంగన్వాడీ సూపర్వైజార్ సుజాత ఎంపీడీఓ మల్సూర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు సూపర్వైజార్ సుజాత బాలింతలకు గర్భిణీలకు పోషణ తిండి పదార్థాల అందించి, వంటకాలను ఏల తయారు చేసుకోవాలనే విధానాన్ని తెలిపారు. సూపర్వైజార్ సుజాత మాట్లాడుతూ... ప్రతి బాలింతలకు గర్భిణీకి, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు, గర్భవతులకు సీమంతాలు, పిల్లలకు అక్షరభ్యాసం చేపట్టారు. పోషణలోపం నుంచి విముక్తి చేసి ఆరోగ్యవంతులుగా చేస్తామని అంగన్వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి, సావిత్రి తల్లులు, ఏఎన్ఎం కవిత, ఆశ భారతి పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఎస్టిటిలను విడుదల చేయాలి







**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 19 సెప్టెంబర్**

బదిలీ అయినా ఎస్టిటిలను విడుదల చేయాలని ఎస్ టి టి యు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం తెలకపల్లి మండలంలోని గౌరెడ్డి పల్లి,లక్నారం,గోలగుండం, పెద్దూరు,ఆలేరు,బొప్పల్లి,పెద్దపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ ఎస్ టీ యు సభ్యులు సభ్యత్వాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు మాట్లాడుతూ వివిధ మండలాలలోని ఖాళీలలో వెంటనే ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి,బదలీలలో ఆగిపోయి ఉన్నా ఎస్ జి టి ఉపాధ్యాయులను విడుదల చేయాలని,పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేసి పి ఆర్ సి నివేదికను తెప్పించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని,317 జీవో బాధితులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రఘురాం రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి, జహంగీర్ భాష,బి.విష్ణు,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లైఫ్ హాస్పిటల్ పై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

**–డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 19 సెప్టెంబర్**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ హాస్పిటల్ లో జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని గతంలో ఈ హాస్పిటల్ పైన పలువురు మరణానికి కారణమైనటువంటి ఆరోపణలు ఉన్నాయి,నిన్న ఒక అమ్మాయిని అమాయక మాటలు,అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయినందున నిన్నటి సంఘటనపై న్యూ లైఫ్ హాస్పిటల్ యజమాని పై చట్ట రీత్యా కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు.గతంలో ఇదే హాస్పిటపై అనేక ఆరోపణలు ఉన్నా,ఆందోళన జరిగిన జిల్లా వైద్యాధికారి గాని పోలీస్ అధికారులు గాని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనిఆరోపణలు ఉన్నాయి.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఇలాంటి అఘాయిత్యాలు,అరాచకాలు జరుగుతున్నా, ఎంతోమంది మరణానికి కారణమైనా హాస్పిటల్ పై చర్యలు తీసుకోవడం లేదని ఇప్పుడైనా అధికారులు స్పందించి హాస్పిటల్ యజమానిపై చర్యలు చేపట్టి హాస్పిటల్ ను సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు.



# ఫోటోగ్రాఫర్ జలాల్ ఆత్మహత్య బాధాకరం





**–ఫోటోగ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 19 సెప్టెంబర్:**

నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం సిరస వాడ గ్రామానికి చెందిన జలాల్ ఫోటోగ్రాఫర్ గా గత కొంతకాలంగా వీడియోగ్రఫీ చేసుకుంటూ కల్వకుర్తి పట్టణంలో అద్దె ఇంట్లో జీవనము సాగిస్తున్నాడని,జలాల్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని,ఆర్థిక సమస్యల వల్ల బుధవారం సాయంత్రం ఊరికి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని తండ్రి చనిపోవడంతో ముగ్గురు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ అన్నారు. గురువారం జలాల్ మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్గించడం జరిగిందని జలాల్ కుటుంబానికి ఫోటో గ్రాఫర్ల సంఘం తోడుగా ఉంటుందన అన్నారు.ఫోటోగ్రాఫర్లకు ఏ సమస్య వచ్చినా సంఘం దృష్టికి తీసుకురావాలని సంఘం తోడుగా ఉంటుందని ఫోటోగ్రాఫర్లు ఆత్మహత్యలు చేసుకోకూడదని అన్నారు.పరామర్శించిన వారిలో కట్ట శ్రీనివాసులు,ఋషిపాగ శీను,సురేష్ వీరేందర్, వాజిద్,నాగరాజు జిల్లాకి చెందిన ఫోటోగ్రాఫర్లు ఉన్నారు.

# రూప్ల తండాలో EGS అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ



**సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పరిధిలోని రూప్ల తండాలో గురువారం సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి 2023 నుంచి మార్చి 31, 2024 వరకు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులను DRP పరిశీలించారు. ఈ మేరకు రాతి కట్టడాల నిర్మాణాల కొలతలు తీసుకున్నారు. ఇక్కడ జరిపిన సామాజిక తనిఖీ సమాచార వివరాలు ఈనెల 23న ప్రజాదర్బార్ లో చర్చిస్తామని DRPతెలిపారు. ఈయన వెంట FA ఉన్నారు.

# రాజకీయ నాయకులతో ఎంపీడీఓ సమావేశం



**సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వార్డు వారీగా రూపొందిన ఓటర్ లిస్ట్ పొరపాట్లు ఉంటే తెలియజేయాలని సూచించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్ పాటిల్, కాంగ్రెస్ నేతలు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

**- బి రవి కుమార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి**




**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
విద్యార్థులు, క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు దేశభక్తి, సేవ భావము అలవర్చుకోవాలని సూచించారు. వివేకానందుని లాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసర విద్యార్థులు యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నప్రాయంలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయం వాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, శ్రీదేవి, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలా రాణి, తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా ఆధ్వర్యంలో

**-అడ్డాకుల కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు**




**అడ్డాకుల, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**
శాఖాపూర్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్, టోల్ ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ దీప మదీయా మాట్లాడుతూ వేగంగా రోడ్డుపై వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, టోల్ ప్లాజా ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్, రూటు ఆఫీసర్ తేజ స్వరూప్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మద్దూరి సురేందర్ రెడ్డి, సీ.ఆర్వో అమర్, ఆర్పిఓ కురుమూర్తి, టోల్ ప్లాజా సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్






**గద్వాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది,మరియు మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,వైద్య సేవల మెరుగుదల మరియు జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్య అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు.హై రిస్క్ గల గర్భిణీ స్త్రీలకు గుర్తించి, ఎటువంటి మరణాలు సంభవించకముందే, వారికి నైపుణ్యంగా వైద్య సేవలు అందించాలన్నారు.ఏ.ఎన్.యం మరియు ఆశాల ద్వారా గర్భిణీ స్త్రీలు యొక్క ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం మరియు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా వైద్యాధికారి మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తుండాలని, తద్వారా సమస్యలను తెలుసుకొని నివారణకు చర్యలు చేపట్టవచ్చాన్నారు.మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ ల కొరతపై ప్రస్తావిస్తూ,త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి,ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందితో పాటు, పరికరాలు, మరియు పర్యవేక్షణకు సంబంధించిన అంశాలను రిపోర్టు చేసి సమర్పించాలని ఆసుపత్రి సూపరిడెంట్ కు ఆదేశించారు. వైద్యుల హాజరు మరియు వారి విధి సమయాలను సక్రమంగా పాటించాలని, డ్యూటీ టైమింగ్స్,చార్ట్స్ సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. ప్రజలు ఇతర జిల్లాల్లోని ఆసుపత్రులకు, ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రికి, రిఫర్ అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారికి అన్ని అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుతూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.ఈ కార్యక్రమంలో డి.యం.హెచ్.ఓ సిద్దప్ప, హాస్పిటల్ సూపరిడెంట్ వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ జాబితా విడుదల

**-21న ధ్రువపత్రాల పరిశీలన**

**-డిఇఓ గోవిందరాజులు**




**నాగర్ కర్నూలు**
జిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో గల బోధన సిబ్బంది ఖలీల భర్తీ కోసం గత సంవత్సరం పరీక్షలు రాసి మెరిట్ జాబితా నుండి 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపిక కాబడిన అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు ఈనెల 21వ తేదీన అనగా శనివారం ఉదయం 10 గంటలకు నాగర్కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్లోని డిఈఓ కార్యాలయం మొదటి అంతస్తు F14 నెంబర్ లో మెరిట్ జాబితాలోని 1:3 నిష్పత్తి ప్రాతిపదికన అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తో హాజరై తమ తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలను పరిశీలన చేసుకోవాలని అన్నారు.నాగర్ కర్నూలు జిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బోధన సిబ్బంది 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని డీఈవో తెలిపారు. ప్రత్యేక అధికారి వివిధ సబ్జెక్టుల పిజి సిఆర్టి లు మరియు వివిధ సబ్జెక్టుల సి ఆర్ డి లు,పి ఈ టీ ల వారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు గత సంవత్సరం పరీక్షలు రాసి మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు డి ఈ ఓ ప్రకటనలో తెలిపారు.

# అడ్డాకులలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**అడ్డాకుల, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**
హెూప్ ఎన్. జి. ఒ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో గురువారం రాత్రి ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో హెూప్ ఎన్జీవో స్టాఫ్ సుప్రియ, ఓ ఆర్ డబ్ల్యు ఓ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగుల విజయమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆజమ్, బీమన్న యాదవ్, సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , బాలరాజ్ హెూప్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాలల్లో దళితులకు ప్రవేశం ఉందనే బోర్డులు ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్19

దేవాలయాలల్లో దళితులకు ప్రవేశం ఉందనే బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ దేవాలయం వద్ద దళితులకు అలయ ప్రవేశం వుందని బోర్డులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార సంఘటనల పై పోలీసు, రెవెన్యూ అధికారులు అలసత్వం వహించవద్దని ఆయన స్పష్టం చేశారు.నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని మూడ్ మల్ గ్రామంలోని యాదెంద్ర స్వామి మూల బృందావన అలయంలో గ్రామ దళితుడైన ఒబులేష్ పెళ్లి చేయకుండా కులవివక్ష పాటించిన సంఘటన పై గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ గ్రామంలోని రైతు వేదికలో బహిరంగ విచారణ చేపట్టింది.అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు కమిషన్ చైర్మన్, సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు వేదికలో జరిగిన బహిరంగ విచారణలో బాధితుడు ఒబులేష్ తో పాటు గ్రామానికి చెందిన మారెప్ప,నాగప్ప,గంగమ్మ లు తమ పట్ల కుల వివక్ష పాటించి దేవాలయంలో పెళ్లిని నిరాకరించి, అవమాన పర్చారని ఆవేదన వ్యక్తం చేశారు.మూడ్ మల్ న్యాయ పొరాట కమిటి నేతలు డిబిఎఫ్ శంకర్,పులి కల్పన మద్దిలేటి,కృష్ణ,పృథ్వీరాజ్, నరేష్ లు కమిషన్ సభ్యుల ముందు మాట్లాడుతూ కుల వివక్ష పాటించి దళితులను అవమానించిన దేవాలయ పూజారి, ప్రభుత్వ ఉద్యోగి అయిన చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, ఆయనను అరెస్టు చేసి జైలు కు పంపాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగం నుంచి సస్పెండ్ కాకుండా శాశ్వతంగా తొలగించాలని, భూసంస్కరణల చట్టానికి విరుద్ధంగా చక్రపాణి కి ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామంలో భూమిలేని దళితులకు పంచాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందని,దళితులకు దేవాలయాల ప్రవేశం లేదని పలువురు దళిత సంఘాల నేతలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ...రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికీ దేవాలయ ప్రవేశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద దళితులకు ప్రవేశం వుందని బోర్డు లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ లను మూడ్ మల్ సభ ద్వారా ఆదేశిస్తున్నట్లు ఆయన తెలిపారు.78 ఏళ్ళ స్వాతంత్ర్య దేశంలో దళితులను కులం పేరుతో అవమానించడం తగదన్నారు.ఒబులేష్ పెళ్లిని అడ్డుకున్న పూజారి చక్రపాణి తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలని ఆయన ఆదేశించారు. ఒకేసారి రెండు ఉద్యోగాలు చేస్తున్న చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు తో పాటు చిటింగ్ కేసును కూడా నమోదు చేయాలని,రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం 2007 నుండి ఆయన తీసుకున్న జీతాన్ని రికవరీ చేయాలని ఆదేశించారు.భూసంస్కరణల చట్టానికి విరుద్ధంగా వందల ఎకరాలు భూమి వున్నట్లు పిర్యాదు లు అందుతున్నందున భూముల పై విచారణ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,అర్డిఓ మధుమెహన్ లకు సూచించారు. గ్రామంలోని బాధితుడైన ఒబులెష్ తో పాటు భూమి లేని దళితులకు భూ పంపిణీ చేయాలని,గుడిసెలు రేకుల షెడ్లలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. విచారణ అనంతరం గ్రామంలోని దళిత వాడలో పర్యటించి దళితులు నివసిస్తున్న గుడిసెలను పరిశీలించారు. ఓబులెష్ ఇంట్లో కి వెళ్ళి కూలిన ఇంటిని, రేకుల షెడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన దళితులతో కలిసి గ్రామ సమీపంలో యాదేంద్ర స్వామి మూల బృందావన ఆలయానికి వెళ్లి వారికి ఆలయ ప్రవేశం చేయించారు.రాష్ట్రంలో ఎక్కడి లేని కుల వివక్ష నారాయణపేటలో కొనసాగడం, జిల్లాలో ఇంకా రెండు గ్లాస్ ల విధానం పాటించడం సభ్యసమాజానికే తలవంపు అన్నారు.దేవాలయాల ప్రవేశం నిరాకరించడం సిగ్గు చేటు అన్నారాయన.గ్రామాలలో అందరూ కలిసిమెలిసి జీవించాలని కులాల మధ్య తారతమ్యం చూపి దళితులపై వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.సివిల్ రైట్స్ డే ను ప్రతినెల నిర్వహించాలన్నారు.చక్రపాణికి స్టేషన్ బెయిల్ కూడా ఇవ్వకుండా ఉండాల్సిందన్నారు. గ్రామంలో ఆరు కుటుంబాలకు భూమి లేనందున వారికి ఇంకా ఓబులేష్ కు కూడా భూమి ఇవ్వాలని ఈ విషయం మక్తల్ ఎమ్మెల్యేతో చర్చిస్తానని ఆయన తెలిపారు. ఓబులేష్ తో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు ఇప్పిస్తామని చైర్మన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.నవంబర్ నెలలో తిరిగి నారాయణ పేట జిల్లాలో కమిషన్ పర్యటిస్తుందని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రివ్యూ మీటింగ్ కు హాజరవుతానని ఆ లోపు రెండు గ్లాసుల పద్ధతిని నిర్మూలించాలని అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్, అదనపు కలెక్టర్ అశొక్ కమార్,అర్డిఓ మధుమోహన్,డిఎస్ పి మహేష్, షెడ్యూలు కులాల అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, తహా సిల్దార్ దయాకర్ రెడ్డి,ఎస్సై నవీద్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,రాష్ట్ర కార్యదర్శి కల్పన,అంబేద్కర్ సంఘం జల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు మద్దిలెటి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.కాగా తమ గ్రామానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, మెంబర్లను మూడుమాల్ గ్రామస్థులు,వివిధ సంఘాల నాయకులు పూలమాల శాలువాతో సన్మానించారు.అనంతరం మక్తల్ విశ్రాంతి భవనంలో దళితుల నుంచి కమిషన్ చైర్మన్ పిర్యాదులు స్వీకరించారు.ఆ తర్వాత మక్తల్ విలేకరులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. మూడ్ మల్ గ్రామంలోని దేవాలయంలో దళితుల పెళ్లి జరగకుండా కుల వివక్ష చూపిన దేవాలయ పూజారి చక్రపాణి పై కఠిన చర్యలు తీసుకునేలా ఎస్సీ ఎస్టీ కమిషన్ తరపున ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

-ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

-కొలువుదిరిన మార్కెట్ నూతన పాలక మండలి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

పేద రైతుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు, మార్కెట్ అధికారుల మంత్రి సమక్షంలో అంతటి రజిత మల్లేష్ అచ్చంపేట మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయగా. కలువు దూరిన నూతన కమిటీని మంత్రి ఘనంగా పూల మాలలు వేసి సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రైతుల పక్షపాతిక సీఎం రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీలు అన్ని సామాజిక వర్గాలకు చెందిన సభ్యులను నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కొలువు దీరిన మార్కెట్ పాలక మండలి



సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ అధికారులకు నూతన చైర్మన్ సమన్వయంతో మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు

# ఎస్-3 అస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం



జహీరాబాద్, సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎస్ 3అస్పత్రిలో ఈ నెల 21వ తేదీన ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వ హిస్తున్నట్లు ఎస్ 3 అస్పత్రి నిర్వాహకులు జోసెఫ్ స్టాలిన్ నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం సెప్టెంబర్ 21నాడు శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. వైద్యశిబిరం లో భాగంగా అంకాలజి కాన్సర్ సేవలు, లాప్రోస్కోపిక్ పరీక్షలు, మహిళలకు బ్రెస్ట్ కాన్సర్ పరీక్షలు, స్త్రీల వ్యాధులకు సంబంధించిన చికిత్సలు, తల, మెడ లకు సంబంధించి ఎదురయ్యే ఇబ్బందులకు చికిత్స, యురాలజీ, నెఫ్రాలజి, ఆర్థో విభాగాలకు, ఫిజియో థెరఫీకి సంబంధించి ఉచిత పరీక్షలను చేస్తామని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని, ఆయా విభాగాలలో ఉచిత వైద్య పరీక్షలు చేస్తారని అయన చెప్పారు. వివరాలకు 9701545063, 9391985050 ఫోన్ నెంబర్ లను సంప్రదించగలరని కోరారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్, సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో గురువారం నాడు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి ని మిలాద్ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ఈద్గా మైదానం నుంచి ర్యాలీని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంతే కాకుండా సాముహిక వివాహాలు చేసుకున్న జంట పెళ్లి కుమారులను వారు ఆశీర్వదించడం జరిగింది. అనంతరం డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మిలాద్ కమిటీ సభ్యులందరికీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన మత పెద్దలందరికీ ప్రత్యేక నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమీల్లోద్దిన్, అక్బర్ అలీ, నర్సింహా రెడ్డి, ముబిన్, బర్కత్ అలీ, అత్తరు గౌరీ, జహీర్ హరబ్బి, ఇమ్మామ్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి,రంగా అరుణ్, నరసింహ యాదవ్, రాజు కుమార్ మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏక దిశా దినకర్మలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండలంలోని ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి చెల్లకోలా లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి ఏకాదిశా దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా గురువారం సాయంత్రం నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యంగా ఉండాలని నాగర్కర్నూల్ ఎంపీ మల్లురవి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ బహదూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# ఒంటెద్దు పోకడ పోతున్న నవాబుపేట్ ఎంపీడీవో కార్యాలయం అధికారులు

**-బిజెపివికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్, నవబుపెట్ మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి.**

నవాబుపేట్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)





వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో రాబోయే సర్పంచ్ ఎన్నికల ఓటర్ లిస్టు జాబితా విషయమై అన్ని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని పార్టీలను కలుపుకోవాల్సింది పోయి కొన్ని పార్టీలతో మమేకమై పోవడం ఎంతవరకు సమంజసం అని బిజెపి నవాబుపేట్ మండల ఇన్చార్జ్ రామకృష్ణారెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సర్పంచ్ ఎన్నికల ఓటర్ లిస్ట్ గురించి చర్చించాలి. కానీ గురువారం నవబుపేట్ మండల కేంద్రంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల మీటింగ్ కాకుండా కొన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలని ప్రశ్నించారు. మండల అధికారులు బిజెపి పార్టీ మండల నాయకులకు ఎవరికి చెప్పారో తెలియదని అన్నారు. మండల నాయకులు ఈ విధంగా ఒంటెద్దు పోకడ పోవటం అన్ని పార్టీలను కలయికలో తారతమ్యాలు చూపడం సరైనది కాదని ఆరోపించారు.

# గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి





**-బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలి**

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 19 సెప్టెంబర్:

గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను కలెక్టర్ బాధావత్ సంతోష్ తనఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ముఖ్యంగా త్రాగునీరు,వర్షపునీటి నిలువ,మరుగుదొడ్లు, అండర్ డ్రైనేజ్ సమస్యలను పరిష్కారానికి కావలసిన నిధులకు ఈ ఈ తో అంచనాలు రూపొందించి నివేదికలను పంపించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారని ఆరా తీశారు.బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే సులువుగా అర్థం చేసుకుంటారని బోధన ఉపకరణాలను ఉపయోగించడం వల్ల విద్యార్థి తన చదువుకున్న అంశాన్ని దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటాడని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశంలోని విషయాలను విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు.విద్యార్థుల కు



మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం ఇవ్వాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానంలో రాణించాలన్నారు. మందుల కొరత ఉంటే ముందుగానే తెరపాలని రాష్ట్రస్థాయిలో మాట్లాడి మందులను తెప్పిస్తామని,వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ జడ్పీ సీఈఓ లక్ష్మీకాంతమ్మ

**-సరైనటువంటి మెనూ ప్రకారం పెట్టడం లేదంటున్న విద్యార్థులు**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 19:



అలంపూర్ మానవపాడు మండలం లో గురువారం రోజున కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జడ్పీ సిఈఓ లక్ష్మికాంతమ్మ ముందుగా ప్రతి క్లాస్ రూమ్ నీ తనిఖీ చేసి విద్యార్థులతో ఏ ఇదంగా విద్య బోధన చెప్తున్నారు మెనూ ప్రకారంగా పెడుతున్నారా లేదా అని అడగడంతో విద్యార్థులు సరైనటువంటి మెనూ ప్రకారము పెట్టడం లేదు అని తెలిపారు. అనంతరం లక్ష్మి కాంతమ్మ మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేస్తే వంటలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం.మెనూ ప్రకారం పెరుగు,గుడ్లు ఇవ్వకపోవడం ఏమిటని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ను జడ్పీ సీఈఓ లక్ష్మీకాంతమ్మ ప్రశ్నించారు.ముందుగా విద్యార్థులకు బోధన ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు.భోజనం సరిగా లేకపోవడంతో ఈలాగే వండుతారా గుడ్డు,పెరుగు,విద్యార్థులకు ఎందుకు ఇవ్వడం లేదని అక్కడున్న ప్రిన్సిపాల్ నీ ఆమె ప్రశ్నించారు.రుచికరంగా లేని భోజనం పెడితే విద్యార్థులు ఎలా తింటారని,మన ఇండ్లలో కూడా ఇదేవిధంగా చేసుకుంటామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు తింటే తెలుస్తది విద్యార్థులకు చేస్తున్న వంటలో మార్పు రావాలని,నాణ్యమైన చదువు చెప్పాలని హెచ్చరించారు.ప్రతి విద్యార్థికీ యూనిఫామ్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.మరోసారి విజిట్ చేసినప్పుడు ఇవన్నీ సరిగ్గా ఉండాలని. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సరిపడా గదులు లేవని, తాగునీటికి ఇబ్బందిగా ఉందని జడ్పీ సీఈఓకు విన్నవించుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో మార్పులు తప్పనిసరిగా చేయిస్తామని,ముందుగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. గదుల కొరత విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూలో మార్పు జరగకపోతే అది ఎవరైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు ఆమె తెలిపారు.లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుంచి నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాలలపై నమ్మకంతో అడ్మిషన్లు చేయించి తమ పిల్లలను వదులుతుంటారు. అలాంటి నమ్మకాన్ని నిజం చేస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్య అందించినప్పుడే నమ్మకం పెరుగుతుందన్నారు. గద్వాల జిల్లాలో ఎక్కడైనా ఏ పాఠశాలలోనైనా విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు.

# కీచక ఆర్.ఎం.పి అరాచకాలను అరికట్టాలి

**-ఆర్ఎంపిని ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేయాలి**
**-న్యూ లైఫ్ ఆస్పత్రికి సీజ్ చేయాలి**
**-న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన మహిళా పట్ల దురుసుదా ప్రవర్తించి లైంగిక దాడులకు పాల్పడిన ఆర్ఎంపీ డాక్టర్ సమీర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బాధిత మహిళ ఆమె కుటుంబ సభ్యులు పలు సంఘాల రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందర బటాయించి రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఏత్మతాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి స్వప్న అనే మహిళ నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని న్యూ లైఫ్ ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ బుధవారం ఆస్పత్రికి రాగ జ్వరం ఎప్పుడు నుంచి వస్తుంది అని మాటల్లో పెట్టి, లైంగిక దాడికి పాల్గొనే ప్రయత్నం చేసిన సమీర్ ను నిలదీసిన సంఘటన చోటు చేసుకుందనీ కుటుంబ సభ్యులు పేర్కొన్నాను. గురువారం విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నేతలు మహిళా సంఘాల నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ సమీర్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి, ఆస్పత్రిని సీజ్ చేయాలని భాధిత




కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. న్యూ లైఫ్ ఆసుపత్రి సీజ్ చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఆర్ఎంపీపై చర్యలు చేపట్టాలని., ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న ఘటన స్థలానికి సిఐ కనకయ్య చేరుకొని అన్ని విధాలుగా దర్యాప్తు నిర్వహించి, చర్యలు చేపట్టుతామని సిఐ కనకయ్య హామీ ఇవ్వడం ద్వారా ఆస్పత్రి ముందన రాస్తారోకో ఆందోళన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు విరమించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# స్వచ్ఛత హి సేవ - ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం





**- విద్యార్థిని, విద్యార్థుల మానవాహారం**
**- ప్లాస్టిక్ పేపర్స్ బ్యాగులు వెయ్యోద్దని స్వచ్ఛ ప్రతిజ్ఞ**

పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆదేశాల గురువారం మేరకు పరిగి మున్సిపల్ పరిధి జడ్పిహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో "ఏక్ పేడ్ మా కే నామ్" లో భాగంగా స్వచ్ఛ సేవ కార్యక్రమాన్ని కమిషనర్ వెంకటయ్య ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులకు డోర్ టు డోర్ చెత్త సేకరణ అవగాహన పరిచి, ప్రతి ఇంటిలో నుండి వచ్చే చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా హానీ కరణ చెత్తగా విడదీసి మీ ఇంటి దగ్గరకు వచ్చే మున్సిపల్ వాహనాలలో వేయాలని సూచించారు. అనంతరం కాలనీల గుండా ర్యాలీని నిర్వహిస్తూ తడి చెత్త పొడి చెత్త గురించి డ్రైనెజి లో ప్లాస్టిక్ పేపర్స్ బ్యాగులు వెయ్యోద్దని వాటిని వాడొద్దని విద్యార్థుల స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న సర్కిల్లో విద్యార్థిని విద్యార్థులకు మానవాహారం చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు పురపాలక మేనేజర్ నరేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు బృందం , మెప్మా టిఎంసి భాగ్యలక్ష్మి, ఆర్పీలు , జూనియర్ అసిస్టెంట్ నీరటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మండలం కొంపల్లిగ్రామచెరువులోవ్యక్తి వృత్తి

వికారాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి )

మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామానికి చెందిన చిన్నగుల్లఆనంతి తండ్రి చిన్న గొల్ల కృష్ణయ్య. అనంతి బతుకుదెరువు కోసం కొత్తగాడి గ్రామంలో కిరాయి ఇంట్లో ఉంటూ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు తన భార్య ఐదు రోజులు తల్లిగారికి దగ్గరకు వెళ్లడంతో వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయకులదగ్గర భోజనాలు చేస్తూభోజనం చేస్తూ గడిపాడు అదే సమయంలో కొత్తగాడి లో వినాయకుల నిమర్జనంలో పాల్గొకో న్నారు నిమర్జనం ముగించుకొని తాగిన మైకంలో తిరిగి ఇంటికి రాలేడు స్నానం చేద్దామనుకొని బట్టలు విప్పేసి తాగిన మత్తులో చెరువులోకిదిగాడు తిరిగి బయటికి రాలేక మృతి చెందింది చిన్న గొల్ల అనంతి ఆయనకు కూతురు ఒక కుమారుడు ఉన్నాడు వారికి న్యాయం చేయాలని కొత్తగాడి దుర్గంచెరువుగ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గ్రామస్తులు కొత్తగాడి గ్రామస్తులు చనిపోయిన వ్యక్తిపై పోలీసులు విచారణ చేయాలని గ్రామస్తులు పోలీసులు విచారణ చేయాలని గ్రామస్తులు తెలియజేశారు



# కొన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్ గురించి చర్చ

**-ఎంపీడీవో అనురాధ.**



నవాబుపేట్ సెప్టెంబరు 19 (ప్రజా జ్యోతి)

నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో అనురాధ ఓటర్ లిస్ట్ గురించి చర్చించారు. ఇప్పటికేగ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా వార్డుల వారిగా సరిచేయాలని సూచనలు చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఓటర్లు ఎవరి వార్డులో వారు కుటుంబ సమేతంగా ఉండే విధంగా ఒక దగ్గరికి చేర్చాలని తెలపడం జరిగిందన్నారు. ఓటర్ లిస్టు జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే నిరభ్యంతరంగా మీయొక్క సలహాలు సూచనలు కూడా తెలపవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నాబుపెట్ మండల పరిధిలోని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై సమావేశం



పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):

ఓటర్ల ముసాయిదాకు పార్టీల ప్రతినిధులు గ్రామాలలో సహకారం అందించాలి అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పరిగి ఎం ఏ కరీం అన్నారు, మండల రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై సమావేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై గురువారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల ముసాయిథి జాబితాను ఈనెల 13వ తేదీన గ్రామపంచాయతీలలో ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిల జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వరకు స్వీకరిస్తామని తెలిపారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యదర్శికి తెలుపగలరని అన్నారు. ఈనెల 26న అభ్యంతరాలు సూచనలు పరిగణలోకి తీసుకొని 28వ తేదీన చివరి ఓటర్ జాబిత ను గ్రామపంచాయతీలలో ప్రచురిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యాలయ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# పంచాయతీ వార్డుల విభజనపై అవగాహన సదస్సు

**-అభ్యంతరాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం**

**-ఎంపీడీవో విశ్వప్రసాద్**



**తాండూర్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :-**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా విభజన అంశంపై స్థానిక ప్రజా ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామ పంచాయతీలలో వార్డుల వారిగా విభజన పూర్తిచేసి ప్రజల అభ్యంతరాల కోసం గడువు విధించామని చెప్పారు. ఇది గడువు లోపల ఏ విధమైన అభ్యంతరాలున్న తెలియజేయాలని కోరమన్నారు. మండలంలో గ్రామపంచాయతీల నుంచి ఈ విధమైన అభ్యంతరాలు రాకపోగా కరణ్ కోట్ గ్రామపంచాయతీ నుండి పలు అభ్యంతరాలు వచ్చినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సైతం తీసుకున్నమన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శరణ్ బస్సప్ప, ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు..

# అక్టోబర్ 1న వయోవృద్ధులకు పురస్కారాలు

**- జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**





మహిళ,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ ఒకటో తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు మంగళవారం తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 25 సాయంత్రం ఐదు గంటల లోపు హైదరాబాద్ మలక్ పేట్ లోని నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కొరకు అర్హత మరియు ఇతర వివరములకై www.wdsc.telangana.gov.in డిపార్ట్మెంట్ వెబ్ సైట్ లో చూడాలని జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి తెలిపారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం





**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం యాలాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ.500 కు గ్యాస్ సిలిండర్లు పొందుతున్న మహిళలకు గుర్తింపు పత్రాల పంపిణీ తో పాటు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. పిసిసి అధ్యక్షుడిగా ఎన్నికల్లో మాటిచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. గతంలో మహిళలకు చేయూతని అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మహిళా సంఘాలకు పూర్వ వైభవం తేవడంతో పాటు రుణాలను కూడా అధిక మొత్తంలో అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళలు ముందుకు వచ్చి గ్రూపులుగా ఏవైనా కర్మ గారాలు స్థాపించుకుంటామంటే ప్రభుత్వం ఆర్థికంగా చేయూతని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావలా రుణాలను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అన్ని అంగులతో ఇంటర్నేషనల్ స్థాయి సౌకర్యాలతో త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్ ఐటిఐ కాలేజ్ తదితర కాలేజీలను త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. యాలాల మండలం తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. జుంటుపల్లి ప్రాజెక్టు మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదిగిన పూర్తి చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపబోతున్నామన్నారు. శివ సాగర్ ప్రాజెక్టు వల్ల రైతుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్పమాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు శ్రీధర్ మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, బీబ్లాక్ అధ్యక్షులు అనిల్ సెట్, డైరెక్టర్ మొగులప్పఅగ్గనూర్ భీమప్ప అగ్గనూరు వెంకటయ్యఎంపీడీవో పుష్పలీల, ఎంఆర్ఓ అంజయ్యలతోపాటు మాజీ సర్పంచులు , మాజీ అధ్యక్షులు భీమప్ప మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సమైక్య సభ్యులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను బెదిరిస్తున్న ఓ రాజా నిద్రలకు రా రాజా

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 19 :**





వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సి.ఆర్.టి ఉద్యోగి రాజు నాయక్ అగ్రైత్యాలకు అవధులు లేవు. పాఠశాలకు రాకపోవడమే కాకుండా అటెండెన్స్ లు కూడా పంపించుకుంటున్నాడు. వచ్చిన రోజు పాఠశాల మధ్యలోనే పై అధికారుల ప్రమేయం లేకుండానే వెళ్లిపోతున్నాడు.తనతో పాటు పనిచేసే లేడీ హ్యాండీక్యాప్డ్ టీచర్ ని తన వైకల్యాన్ని ఎత్తిచూపుతు భయాందోళనకు గురి చేస్తున్నాడు.అక్కడ పని చేసే లేడీ వర్కర్లపై ఉద్దేశపూర్వక మాటలను మాట్లాడుతూ దూషిస్తున్నాడు.మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పాఠశాల పనివేళలో విద్యార్థుల గదిలోకి వెళ్లి డోర్ లాక్ చేసుకుని నిద్రపోతున్నాడు.తరచుగా ఇలాగే జరుగుతుంది కాబట్టి ఇదేమిటని తోటి ఉద్యోగులు ప్రశ్నిస్తే కొంతమంది ఉపాధ్యాయులను ఈయన అదుపులో పెట్టుకొని తోటి పి ఆర్ టి ఉపాధ్యాయురాలు ని క్లాస్ నుంచి బయటకు పిలిపించి మూడున్నర గంటలసేపు ఆమెను బెదిరించడం జరిగింది.ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే వాళ్లను కూడా నాకే చెప్పేంత వాళ్ళు మీరు అని హేళనగా మాట్లాడుతున్నాడు.గతంలో పి ఆర్ టి రాజు పై స్థానికులు ఫిర్యాదు చేయగా పాఠశాల యజమాన్యము చూచి చూడనట్లు వదిలేస్తున్నారు.ఇలాంటి టీచర్ల వల్ల ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివిన గత సంవత్సర పదవ తరగతి 30 మంద విద్యార్థలకు 12 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.ఇలాంటి టీచర్లు ఉంటే ఫలితాలు ఇలానే ఉంటాయని స్థానికులు వాపోతున్నారు.పాఠాలు బోధించే ఉపాధ్యాయులే ఇలా స్త్రీలపై అగ్రైత్యాలకు పాల్పడితే సమాజం ఎటు పోతుందని స్థానికులు మండిపడుతున్నారు.అక్షరాలు చెప్పే నోటితో దుర్భాషలాడటం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ముక్కుపై వేలేసుకుంటున్నారు.ఉపాధ్యాయులు చేసే ఈ కార్యకలాపాలను చూసి విద్యార్థులు కూడా చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని సమాచారం.గతంలో ఒకరోజు గిరిజన ఆశ్రమ పాఠశాలలో నీటి సమస్య ఏర్పడడంతో పిల్లలకు వెనుక ఉండి విద్యార్థులకు కల్లగొల్ల మాటలు చెప్పి టీచర్లపై పెత్తనం పొందడానికి విద్యార్థులను ఎనిమిది కిలోమీటర్ల వరకు ఎండలో నడిపించుకుంటూ చౌడపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేయించడం జరిగింది.పాటలు నేర్చుకునే పిల్లలకు తన సొంత ప్రయోజనాల కోసం వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.తక్షణమే ఇలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు మంచి స్పందన





**-దేశంలోనే అత్యదిక సభ్యత్వం గల పార్టీగా గుర్తింపు**

**-మండల పార్టీ అధ్యక్షుడు ప్రభు శంకర్**

**తాండూర్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :-**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంకోటబాస్పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని మండలం పార్టీ అధ్యక్షుడు ప్రభు శంకర్, జిల్లా నాయకులు బంటారం భద్రేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ల నేత్రుత్వంలో పార్టీ సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక పార్టీ అని పేర్కొన్నారు. కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ముందుకు వెళుతుందన్నారు. భారతదేశన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ స్థాయికి తెచ్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుంది అన్నారు. అంతే కాకుండా ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా ఒక నీతివంతమైన పాలన అందించిన గొప్ప నేత అని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా అటు దేశము ఇటు తెలంగాణ రాష్ట్రము అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అందరూ భారతీయ జనతా పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యాలయాలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**- జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

గత సంవత్సరం నిర్వహించిన ఆన్లైన్ పరీక్ష మెరిట్ ఆధారంగా కస్తూరిబా విద్యాలయాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి తెలిపారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్టి, సిఆర్టిటి, పిఈటి లు తోపాటు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని స్పెషల్ ఆఫీసర్ సిఆర్టీల ఖాళీలలో తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు గత సంవత్సరం ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగింది. తద్వారా మెరిట్ లిస్ట్ ఆధారంగా ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. ప్రస్తుతం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఉన్నటువంటి ఖాళీలను గత సంవత్సరం నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులతో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయమని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి..



కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్ 03, పీజీ సీఆర్టీ ఇంగ్లీష్ 05, పీజీ సీఆర్టీ ఫిజిక్స్ 01, పీజీ సీఆర్టీ కెమిస్ట్రీ 02, పీజీ సీఆర్టీ బాటనీ 01, పీజీ సీఆర్టీ నర్సింగ్ I ఆండ్ II 04, పీజీ సీఆర్టీ తెలుగు 03, సీఆర్టీ తెలుగు 01, సీఆర్టీ హిందీ 03, సీఆర్టీ ఇంగ్లీషు 02 , సీఆర్టీ మాథ్స్ 06 , సీఆర్టీ ఫిజికల్ సైన్స్ 04, సీఆర్టీ బయోలాజికల్ సైన్స్ 04, సీఆర్టీ సోషల్ 01, పిఈటీ 05, అదేవిధంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ 01 , సీఆర్టీ మాథ్స్ 01 మొదలగు ఖాళీలు ఉన్నాయని విద్యాశాఖ అధికారి వివరించారు.

# ఇద్దరు అన్నదమ్ముల గొడువలో మద్య లో వచ్చిన తల్లి మృతి

**పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో దారుణ సంఘటనలో ఒక వృద్ధురాలు తన కొడుకులు గొడవ పడుతుండగా వారివి వారించడానికి మధ్య లో వెళ్లి తన చిన్న కొడుకు తోయడంతో సిమెంట్ రోడ్డు పై బలంగా పడి మృతి చెందింది. పరిగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము పరిగి మున్సిపల్ పరిధిలో ని నజీరాబాద్ తండాకు చెందిన కుక్కల అలియాస్ చెంచు పెంటయ్య తల్లి శంకరమ్మ తమ్ముడు శ్రీను పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో నివసించేవారు. ఇక్కడ ఇతని తమ్ముడైన శ్రీను ఆరోగ్యం బాగా లేనిచో ఆసుపత్రిలో చేయించడానికి డబ్బుల కొరకు మహ్మదాబాద్ గ్రామాని చెందిన పసుపుల మల్లయ్య దగ్గర 5 వేల రూపాయిలు అప్పు తీసికొని రమ్మని పెంటయ్య తమ్ముడు శ్రీను చెప్పడంతో ఇతన తన భార్య లక్మీ తో సహ మహ్మదాబాద్ వెళ్లి 5 వేల రూపాయిలు తీసికొని వచ్చారు. అక్కడ వున్న సత్యమ్మ కొడుకు తిమ్మయ్య అలియాస్ రాజు పెంటయ్య దగ్గర కొన్ని రోజుల క్రితం తీసుకున్న 5 వందల రుపాయల ఇవ్వమని అడుగగా సత్యమ్మ తన మనవరాలి పుట్ట గొలుసులు కుదవ పెట్టి ఇస్తానని చెప్పింది అంతలో అతని తమ్ముడు నన్ను చూడడానికి వచ్చి ఆమె దగ్గర ఇచ్చిన డబ్బులు అడుగుతావ అవి నేనే ఇస్తాను అని అనడంతో ఇద్దర్ మద్య గొడవ మొదలయి మాట మాట పెరిగి శ్రీను చేతులతో పెంటయ్య కు కొట్టడంతో తల్లి శంకరమ్మ వారిని విడిపించడానికి మద్య లో వెళ్లింది శ్రీను శంకరమ్మ ను నెట్టడంతో అమె రోడ్డు పై పడి పైకి లేకపోవడంతో గ్రామస్థులు అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో అమెను పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మరణించినట్లు తెలిపారు. కోపంతో చెంచు పెంటయ్య తమ్ముడు శ్రీను వారి తల్లి శంకరమ్మ ను నెట్టడంతో అమె సిసి రోడ్డు పడి మరణించిందని శ్రీను పై పెంటయ్య ఫిర్యాదు చేసినందున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.



# అయోధ్య సేన యువజన సంఘం వినాయక లడ్డు వేలం



**పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలో అయోధ్య సేన యువజన సంఘం ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంలో మొదటి లడ్డును ఎం.నరసింహులు 1,50,000/- తీసుకున్నారు, రెండవ లడ్డును అనిల్ 1,62,000/- కీ తీసుకున్నరు, లక్కీ డ్రా ద్వారా తీసిన వాషింగ్ మిషన్ను ప్రణశ్రీ గెలుపొందడం జరిగింది.

# ఘనంగా స్పందన డిజిటల్ స్టూడియో ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

వనస్థలిపురం పరిధిలోని ఎస్ బి హెచ్ రోడ్ గణేష్ టెంపుల్ సమీపంలో స్పందన డిజిటల్ స్టూడియో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది స్టూడియో యజమాని కలాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా చూపించగలిగేది ఏదైనా ఉన్నదంటే అది ఒక ఫోటో మాత్రమేనని ఈ సందర్భంగా అన్నారు చక్కటి కెమెరాలతో అధునాతనమైన కెమెరాలు వీడియోలు పెండ్లిల్లు పుట్టినరోజు శుభకార్యాలు అవుట్డోర్ యూనిట్స్ చేయుటకు సంతోషిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు ఫోటో అనేది ఒక చక్కటి ప్రతిబింబమని అన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# పిఆర్టియు టిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షులుగా బి. తిరుమలేష్
- ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. యాదగిరి



యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని స్థానిక యాచారం జెడ్పి హైస్కూల్లో గురువారం పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంచాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎన్నికల పరిశీలకులుగా ఇబ్రహీంపట్నం అధ్యక్షులు పరమేష్, సరూర్నగర్ అధ్యక్షులు మధుసూదన్ గౌడ్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా వారి ఆధ్వర్యంలో మూడేళ్ల కాలానికి అనుగుణంగా పిఆర్టియు టిఎస్ మండల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా బి. తిరుమలేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ యాదగిరి, అసోసియేట్ అధ్యక్షులుగా పి హరిప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జి జయమ్మ, కార్యదర్శిగా జే శ్రవణ్, మహిళా కార్యదర్శిగా జే సాధన తో పాటు ఇతర కార్యవర్గ కమిటీ సభ్యుల్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి, సంపాదకవర్గ సభ్యులు జగన్మోహన్ గుప్తా, కృష్ణారెడ్డి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి ఇతరులు హాజరై ఎన్నికైన నూతన కార్యవర్గ కమిటీని సన్మానించి అభినందించారు.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం

-కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్



నందిగామ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)

ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజాసేవకే నా జీవితం అంకితం అని కొత్తూరు మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ వీరమని హేమ దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని రోడ్డు విస్తరణలో భాగంగా ఎక్కడికక్కడ గుంతలు తవ్వి వదిలేశారు ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో గుంతలు పూడ్చేశారు. షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ సహాయ సహకారాలతో మరింత సేవ అందజేస్తామని అన్నారు.

# పేద విద్యార్థులకు స్ఫూర్తిదాయకం





-ఎస్ఐ రాథోడ్ మంజుల

-శిక్షణ పూర్తి చేసుకొని బాధ్యతలు స్వీకరణ

బషీరాబాద్ 19 ప్రజా జ్యోతి

పట్టుదల కృషితో ఎక్కడో కర్ణాటక గోగి శాపురం నుండి జీవన్గి వచ్చి స్థిరపడిన నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించి జీవన్గి ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి వరకు ఇక్కడే చదువుకొని ఇంటర్మీడియట్ తాండూర్ లో, ఎంబీఏ హైదరాబాదులో అంతలోని కానిస్టేబుల్ ఉద్యోగం పొంది విధులు నిర్వహిస్తుండగానే ఎస్ఐ ఉద్యోగం సాధించారు. రాథోడ్ మంజుల నిరుపేద కుటుంబాలనుంచి వచ్చే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.ఎస్ఐ ఉద్యోగం సాధించి రాథోడ్ మంజుల ట్రైనింగ్ పూర్తి చేసుకొని బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన లక్ష్మణ్ సోనీ బాయి దంపతులు, ముగ్గురు కుమారులు, ఒక్క కూతురు, విష్ణు, అన్య, అర్జున్, మంజుల కూతురు, ఆమె తల్లిదండ్రులు గని కార్మికులుగా పనిచేసే జీవనం గడిపారు, అన్నదమ్ములు కూడా గని కార్మికులుగా కష్టపడి మంజులను చదివించారు. తాను కూడా కష్టపడి చదువులో ఎక్కడ వెనుకకు పడకుండా ముందుకు సాగి ఉన్నత ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను ఆదుకోవాలని, అన్నదమ్ముల మాట ప్రకారం, నడుచుకొని కష్టపడి చదివింది నాటి ప్రభుత్వ హయంలో ఎస్ఐ ఉద్యోగం రావడం పట్ల జీవన్గి గ్రామ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ట్రైనింగ్ పూర్తిచేసుకుని బాధితులు చేపట్టడానికి సిద్ధమైన రాథోడ్ మంజుల అధికారుల నుండి నియామక పత్రం పొందారు. ఎస్ఐ ఖాకీడ్రెస్ వేసుకొని తల్లిదండ్రుల అన్నదమ్ముల ఆశీర్వాదం పొందారు. తాను డ్యూటీలో బాధ్యతగా వ్యవహరిస్తాను అన్నారు.గురువారం రోజు జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయానికి వెళ్లి ఎస్ఐ మంజులరాథోడ్ పూజలు నిర్వహించారు అదేవిధంగా ( బర్కాల) సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ఎస్ఐ రాథోడ్ మంజుల వారి ఆరాధ దైవమైన దేవునికిప్రత్యేక పూజలు చేశారు. మరియు గ్రామ పెద్దలు, వారి కుల పెద్దలు, పలువురు రాజకీయ నాయకులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాము నాయక్,నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంపిరెడ్డి, నరేష్ చౌహాన్, పవన్ ఠాకూర్, ప్రతాపరెడ్డి, సిద్ధు, శైలు గౌడ్, బసప్ప కురుపతి, యాదవ రెడ్డి, శంకు పటేల్, జగదీష్, భీమప్ప, రాము నాయక్, వారి కుటుంబ సభ్యులు అర్జున్ అన్య విటల్ , గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ పోలీస్ కమిషనరేట్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌కు డాక్టరేట్

-కే విజయ్ కుమార్ ను అభినందించిన కమిషనర్

ఉప్పల్ 19 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న కొండా విజయ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖలో తూర్పు మల్లారెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ కవుల పాత్ర అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించిన సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు అభినందించారు. విజయ్ కుమార్ సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు మండలం నారాయణపురం గ్రామంలో కొండా కాశయ్య అంజమ్మ దంపతులకు జన్మించాడు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఓ పక్క ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే డాక్టరేట్ సాధించడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం చేస్తూ కూడా పరిశోధన మీద మక్కువతో డాక్టరేట్ సాధించడం తోటి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో నూతన అంశాల మీద పరిశోధన సాగించి మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ జ్ఞానవంతులై దేశ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ సుగుణ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ అశోక రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి గారు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలి





**-పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిమిల్ల గణేష్ నేత**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి)**

పద్మశాలి లందరూ ఆర్థికంగా ఎదిగి సామాజికంగా, రాజకీయంగా మన ఉనికిని చాటుకున్నప్పుడే సమాజంలో మనకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిట్టి మిల్ల గణేష్ నేత తెలిపారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్టిమిల్ల గణేష్ నేత అధ్యక్షతన దమ్మాయిగూడ, తిరుమల గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులందరూ హాజరై సంఘ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుటకు అభిప్రాయాలు సూచనలను తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిట్టిమిల్ల గణేష్ నేత మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి కుల సంఘం మన పద్మశాలి సంఘం అని, మన సంఘ నిర్మాణాలను చూసి సమాజంలోని మిగతా కులస్తులు కూడా కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దిశలో కొనసాగుతూ రాజకీయంగా లబ్ది పొందుతున్నారని తెలిపారు. పద్మశాలీల ఐక్యత, అభివృద్ధి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తన చివరి శ్వాస వరకు కృషి చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం మనందరిపై ఉందని, అందుకు మనందరం కార్యోన్ముఖులం కావాలని అన్నారు. జిల్లాలోని పద్మశాలీల అందరిని ఏక తాటిపైకి తీసుకొచ్చి సామాజిక, ఆర్థిక,రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడం సంఘం ఏకైక లక్ష్యం అని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శిలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు ముఖ్య సలహాదారులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం, పద్మశాలీల జీవనస్థితి గతుల మార్పు కోసం, జనాభా ప్రాతిపదికన రాజకీయ వాట సాధించే వరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. పద్మశాలీ కుటుంబాల బాగుకోసం రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మరియు దేశవ్యాప్తంగా అఖిలభారత పద్మశాలి సంఘం చేస్తున్న కృషిని జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు ముక్తకంఠంతో అభినందించారు.భవిష్యత్తులో వారి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యర్రమాద హరి నారాయణనేత , ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్ నేత, బోనకుర్తి అర్జున్ నేత, దోమల రాజేంద్ర కుమార్ నేత , వడ్డేపల్లి వంశీ కుమార్ నేతలు, కార్యదర్శులు సబ్బం రామకృష్ణ నేత, కటకం శ్రీనివాస్ నేతలు, సంయుక్త కార్యదర్శులు దొంత వెంకటేశ్వర ఋషి నేత, గుర్రం రామకృష్ణ నేత, పాసికంటి హరిబాబు నేత, బోనకుర్తి శ్రీనివాస్ నేత, ఎర్ర మాద సాయి చరణ్ నేతలు, ప్రచార కార్యదర్శి సామల నరసింహ నేత, సంఘ ముఖ్య సలహాదారులు కూరపాటి నాగేశ్వరరావు నేత, బొమ్మ అమరేందర్ నేతలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బొమ్మ ప్రవళిక నేత, పడిగే రవి నేత, విజయ్ కుమార్ నేత, అనిల్ కుమార్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రక్షణ కరువు




**-కిటికీ డోర్లు పగలగొట్టి వంట పాత్రల చోరీకి యత్నం**

**-స్కూల్ ఆవరణలో గుట్కాలు నమిలి ఉమ్మివేసి కలుషితం చేస్తున్న ఆకతాయిలు**

**-సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి**

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని కుంట్లూరు లో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రక్షణ కరువైంది. ప్రశాంతమైన వాతావరణం లోనే ఏ విద్యార్థి అయినా విద్యను అభ్యసించి చదువులో రాణించగలుగుతారు. అందుకు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్య భాగమే.అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని కుంట్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఒకే చోట ఉన్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిమజ్జనోత్సవం సందర్భంగా రెండు మూడు రోజులు బడులకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.ఇదే అదనుగా భావించిన కొందరు గుర్తు తెలియని ఆకతాయిలు స్కూలు ప్రాంగణంలోకి ప్రవేశించి వంట సామాగ్రి ఉన్న గది ఇనుప ఊచలను వంచి కిటికీలను పగులగొట్టి లోపలికి దూరి గదిలోపల ఉన్న వంట సామాగ్రిని చోరీ చేసేందుకు ప్రయత్నించినట్లుగా స్పష్టమవుతుంది. గత మంగళవారంతో స్కూలుకు సెలవులు ముగిసి బుధవారం స్కూల్ ప్రారంభం కావడంతో ఉదయం అక్కడకు వచ్చిన ఓ ఆయా జరిగిన తంతును చూసి నోరు వెళ్లబెట్టడం ఆమె వంతయింది.గతంలోనూ వంట సామాగ్రి ఉన్న గది తలుపులను పగలగొట్టడంతో తలుపులకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు.అంతేకాకుండా క్లాస్ రూమ్ ఆరు బయట విద్యార్థులు కూర్చునే టేబుల్స్ పై గుట్కాలు నమిలి టేబుల్స్, గోడలు, మెట్లపై ఉమ్మి వేయడంతో స్కూలు ఆవరణ మొత్తం కలుషితమవుతుంది. దీంతో స్కూలు టీచర్లు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించాలన్న, విద్యార్థులు ఆటల సమయంలో బయటకు వచ్చి ఆడుకోవాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.స్కూల్ ఆవరణలో గల మంచినీటి ట్యాంకులకు అమర్చిన కుళాయిలు సైతం పాడు చేస్తుండడంతో ట్యాంకులో ఉండే నీరు సైతం వృధాగా పోతుందని స్కూల్ సిబ్బంది చెబుతున్నారు.స్కూల్ ఆవరణలో అప్పుడప్పుడు ఖాళీ మద్యం బాటిళ్లు,తాగి పడేసిన సిగరెట్ ముక్కలు దర్శనమిస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. స్కూలు పరిసరాలు అపరిశుభ్రం చేయడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్కూల్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రంగాపూర్ లో ఘనంగా గణనాథుని నిమర్జనం



**నందిగామ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో మహాదేవ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో నిమర్జనానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నవపేట్ రవీందర్ గౌడ్, కల్వకోల్ శేఖర్, జ్ఞానేశ్వర్, సాంబయ్య, నందమయ, కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై నారాయణకు ఘనంగా సన్మానం

**సంగారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**



రాయికోడ్ పోలీస్ స్టేషన్ కు ఇటీవల కొత్తగా వచ్చిన ఎస్సై నారాయణ ను మండల పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు గురువారం నాడు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ.. శాంతి భద్రత విషయంలో సహకరించాలని, ప్రజా సమస్యలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని బిఆర్ఎస్ నాయకులకి విజ్ఞప్తి చేశారు. నూతన ఎస్సై ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అంజి, ధర్మాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమంతు, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు దిగంబర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాజ్, జంబిగి రమేష్ తదితరులు ఉన్నారు.

## స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ సద్వినియోగం చేసుకోవాలి

**-విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నీరజ్ ఖత్రి**

**ఘట్కేసర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లోని వెనుకబడిన ప్రాంతాల నుండి బాలికలకు సాధికారత కల్పించడానికి ఉద్దేశించిన ముఖ్య కార్యక్రమం గురువారం విప్రో కన్స్యూమర్ కేర్, లైటింగ్ సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ యొక్క 9వ ఎడిషన్‌ను విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నీరజ్ ఖత్రి ప్రకటించారు. విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖత్రి మాట్లాడుతూ ఈ సం. 1,500 మంది అర్హులైన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినులకు ఆర్థికంగా ఆదుకొని చదువులో రాణించేలా చూడడానికి విప్రో సంస్థ 'సంతూర్ ఉపకారవేతనాల'ను అందిస్తుందన్నారు.

# రాష్ట్రం అన్ని వర్గాల ప్రజలు గణనాథుడి కృప వల్ల సుభిక్షంగా ఉండాలి

**-ముత్తయిదువులచే కుంకుమ పూజ చేయడం అభినందనీయం....**

**-మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి...**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం టెంపుల్ బస్ స్టాప్ లో పరిధిలోని కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయట పడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు,అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్ట్ ల సమక్షంలో న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ భాసూరి సాయి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో మంచితనానికి మారు పేరైన న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దినపత్రిక ఎడిటర్ భాసూరి సాయి జన్మదిన వేడుకలు గురువారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి న్యూస్ ఎక్స్ ప్రెస్ విలేఖరి షబ్బీర్ మాట్లాడుతూ రాసే ప్రతి అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటుపడుతూ, సమాజానికి తమవంతు భాధ్యతగా తీసుకోని మంచిని కోరే నిఖార్సైన మనిషి, నిజాన్ని నిర్భయంగా తన పెన్నునే గన్నుగా మార్చి పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న,సాయి అన్నకు హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పలు పత్రిక విలేఖర్లు పుట్టి నగేష్, శ్యామ్ సుందర్, అంజిబాబు నాగుల, నాగరాజు, ఓదెలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియామకం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**

యం పి వద్ది రాజు రవిచంద్ర నివాసంలో గురువారం మూన్నురుకాపుల సమావేశాలు నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తం రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా పర్వత సతీష్ కుమార్ పటేల్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా పర్వత సతీష్ కుమార్ పటేల్ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు మున్నూరు కాపు సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మున్నూరు కాపులనంత ఏకతాటిపై తీసుకువచ్చి మున్నూరు కాపుల ఐక్యతను చాటుతానని అన్నారు. పదవి బాధ్యతలను రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ విట్టల్, వి ప్రకాష్, మాజీ మంత్రి జోగు రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ చెల్లా హరి శంకర్, మీసాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**

వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద నియోజకవర్గ నాయకులు, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, పట్వారీ శశిధర్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నవాజ్, రెహ్మాన్, అనిల్ యాదవ్, సంగమేష్, రాజు, శ్రీనివాస్, శివ, రూబిన్, మహిళ నాయకులు శ్రీదేవి, శిరీష సత్తుర్, మనెమ్మ, దుర్గ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాల్లో మార్పుల చేర్పులకై అభ్యంతరాల స్వీకరణ

**- అభ్యంతరాలకై ఈనెల 21 వరకు గడువు**

**- అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం**

**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**



ఓటర్ల జాబితాల్లో మార్పులు చేర్పులు సవరణల అభ్యంతరాలకై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా వార్డుల వారిగా ఓటరు జాబితాలను ఇప్పటికే ఓటర్ల ప్రదర్శన కోసం అందుబాటులో ఉంచామని ఆయా గ్రామాల్లో ఓటర్ల జాబితాల్లో ఎక్కడైనా తప్పులు దొర్లితే తమ దృష్టికి తేవాలన్నారు. మార్పులు చేర్పులు, అభ్యంతరాలు, సవరణల విషయమై లిఖిత పూర్వకంగా రాసి అందజేసిన అభ్యంతరాలను మాత్రమే పరిగణలోనికి తీసుకుంటామన్నారు. లిఖితపూర్వక అభ్యంతరాలను ఈనెల 21 సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలని వ్యవధి దాటాక ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబడవని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు అరవింద్ నాయక్ ఇతరులు ఉన్నారు.

## గ్లోబల్ పీస్ అవార్డుకు-24కు సీనియర్ జర్నలిస్ట్ పిల్లే రామచందర్ ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**



గత 30 సం.లుగా పత్రికా రంగంలో తినలేని విశేషంగా కృషి చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ పిల్లే రాంచందర్ గ్లోబల్ పీస్ అవార్డు-24ను అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో షాంశీర్ జంగ్ లోని శారద విద్యాలయం జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ డా.బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, చత్రినాక ఏసీపీ చంద్రశేఖర్, అమీర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫారుకలి ఖాన్ లు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ గోగులమంద స్వరూప రాణి, ఓయూ పర్యావరణ శాఖ అసిస్టెంట్ ప్రొ.డా సయ్యద అజీ మున్నిసకు కూడా ఈ అవార్డు బహూకరిస్తున్నట్టు తెలిపారు.

# స్కూల్ గేమ్స్ నిర్వహణకై దాతల సహకారం

**-దాతలకు కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల యాజమాన్యం..**

**రాజాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ):-**

రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణ కోసం దాతలు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా నగదు సమకూర్చిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఏ క్రీడా పోటీల్లో విద్యార్థులకు అవసరమయ్యే క్రీడా దుస్తులు , ఇతర ఆట వస్తువుల కొరకై గ్రామానికి చెందిన కొందరు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారన్నారు. సహాయం అందించిన వారిలో ఉమ్మడి డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి 15 వేల రూపాయలు, యువ వ్యాపారవేత్త కట్టా సంతోష్ కుమార్ 20 వేల రూపాయలు, బంగారి వెంకటేష్ 10 వేల రూపాయలు , గుర్రం కాడి యాదగిరి 10 వేల రూపాయలు, పోలేపల్లి నరేష్ పదివేల రూపాయల విలువచేసే 20 కుర్చీలను పాఠశాలకు విరాళంగా అందజేయగా, చుక్క మల్లయ్య 5 వేల రూపాయలు, తిరుమలాపూర్ టీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు పుల్లారెడ్డి 5 వేల రూపాయలు , పట్ల రఘునందన్ రెడ్డి (ఉపాధ్యాయులు) 5 వేల రూపాయలు అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, మండల నాయకులు మామిళ్ల బుచ్చిరెడ్డి, చుక్క నరసింహులు,తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, చాకలి లింగం, మేకల బాలయ్య,



గుర్రం కాడి రాజు, మేకల శ్రీనివాస్, చింతకింది కృష్ణ, పోలేపల్లి చంద్రయ్య, మంగలి ఆంజనేయులు, వద్దే గోపాల్, చుక్క రమేష్ , ఎండి రహమద్ పాషా లు సామూహికంగా 80 వేల రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే మండల స్థాయి ఆటల పోటీలకు అలాగే పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేయూత నందించినందుకు పాఠశాల తరపున ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, గ్రామస్తుల సహాయ సహకారాలు పాఠశాలపై ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు.

# పంటపొలంలో క్షుద్రపూజలు

**- పొలంలో మొక్కలు పీకి పిండిబొమ్మకు కట్టెపుల్లలు కుచ్చి క్షుద్ర పూజలు చేసిన వైనం.**

**చేవెళ్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

అంతరిక్ష రహస్యం చేదిస్తున్న యుగంలో క్షుద్ర పూజలు జరుగుతున్నాయి. పల్లెల్లో అజ్ఞానాన్ని నమ్ముకున్న మూఢ? జనం కొందరు మూఢవిశ్వాసాలను నమ్మి తమ లైఫ్ ను రిస్క్ లో పెట్టడమే కాకుండా శ్రమనునమ్మి బ్రతికే రైతులను గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తున్న ఘటన చేవెళ్ల మండలంలో జరిగింది. వివరాలలోకి వెళితే చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో గురువారం క్షుద్ర పూజ కలకలం రేపింది. ఆ గ్రామానికి చెందిన ఆవుల అనంతయ్య అంతారం రెవెన్యూ సర్వే నంబర్ 15 పంట పొలంలో చామంతి పంట వేశాడు. బుధవారం పున్నమి రాత్రి పంట పొలంలో పసుపు, కుంకుమ కలిపిన అన్నం, పిండితో తయారు చేసిన ఓ బొమ్మ, దానికి రెండు చిన్న కట్టెపుల్లలు కుచ్చి ప్లాస్టిక్ ప్లేట్ లో ఉంచి క్షుద్రపూజలు జరిపిన ఆనవాళు బయటపడ్డాయి. పొలంలోని పంట మొక్కలను పీకేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గురువారం ఘటన చూసి పొలం రైతు భయాందోళనకు గురై 100 కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్షుద్ర పూజలకు సంబంధించిన ఆ వస్తువులను



పోలీసులు తీసేశారు. ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని పొలం యజమానికి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పొలందారులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**- బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ టేనావతిని ఘనంగా సంబంధించిన కాంగ్రెస్ నాయకులు**

**చేవెళ్ల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. వీడ్కోలు సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి యాలాల మహేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మోడల్ స్కూల్ అభివృద్ధి కొరకు ప్రిన్సిపాల్ టేనావతి ఎంతో కృషి చేశారన్నారు. పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రిన్సిపల్ వారిని ఎంతో ప్రోత్సహించింది



అన్నారు ఎప్పటికప్పుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ టేనావతి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటలో గణేష్ లడ్డూ దక్కించుకున్న మద్దెల పద్మ వెంకటేష్ గౌడ్ దంపతులు



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

భక్తుల చేత నిత్యం విశేష పూజలు అందుకొని నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని గంగమ్మ ఒడికి గణపయ్య చేరుకునే సమయంలో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సూర్య నగర్ కాలనీవాసుల సమక్షంలో లడ్డు ప్రసాదం వేలంపాట ఆసక్తిగా నెలకొంది. ఈ క్రమంలో మద్దెల పద్మ వెంకటేష్ గౌడ్ దంపతులు వేలం పాటలో 6,11,116 రూపాయలకు వేలం పాటలో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతి లడ్డు ప్రసాదాన్ని మద్దెల వెంకటేష్ గౌడ్ తలపై ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల తో తమ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ గణపయ్య ఆశీస్సులు కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని అన్నారు.

## వైభవంగా నక్కర్త హనుమాన్ దేవాలయ గణనాథుడి పూజా, శోభాయాత్ర

**- గణనాథుడి లడ్డును దక్కించుకున్న పాశ్ఛ శ్రీశైలం**

**- అన్నదానం నిర్వహించిన బండ రాజు**



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

మేడిపల్లి నక్కర్తలో హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కలకొండ బీరప్ప, వైస్ చైర్మన్ జమ్ము గుండాలు ఇతర ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జై బోలో గణేశ్ మహరాజ్‌కీ.. కలకొండ అంజయ్య ఇతర నిర్వాహకుల ఆధ్వర్యంలో గణనాధుడి లడ్డు వేలం వేయగా లడ్డును దక్కించుకొని గణనాథుడి కృపకు పాత్రులు కావాలని భక్తులు, ప్రజలు వేలం పాటలో పాల్గొన్నారు. మొదట లడ్డూ వేలం వేయగా రూ. 81 వేలకు పాశ్ఛ శ్రీశైలం దక్కించుకోగా.. కలశంను సింధం శ్రీశైలం రూ. 22 వేలకు, హుండీని బింగి యాదయ్య రూ. 25 వేలకు, పట్టు వస్త్రాలను కలకొండ వెంకటేష్ రూ. 25 వేలకు దక్కించుకున్నారు. ఉత్సవాల్లో బండ రాజు అన్నదానం నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథుడి ఊరేగింపులో భజన కీర్తనలతో కోలాటలు, ఆటపాటలతో గణనాథుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహక కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి గుడికి విరాళాల వెల్లువ

- గంగ పుత్ర సంఘం తరఫున లక్ష యాభైవేలు విరాళం అందజేసిన బాబు రావన్న



చేవెళ్ల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం పామేన గ్రామంలో నిర్మిస్తున్న వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. గురువారం గుడి నిర్మాణానికి జియా గూడ వాస్తవ్యులు గంగ పుత్ర సంఘం తరపున బాబు రవన్న ఆధ్వర్యంలో లక్ష యాభై వేలు, బాబు రవన్న 21000, శ్రీనివాస్ ఫ్రెండ్స్ 11 వేలు, నర్సింగ్ రవన్న ఐదు వేలు వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి అందజేశారు. గుడి నిర్మాణ కమిటీ విరాళాలు అందజేసిన వారికి స్వామి కృప ఎల్లవేళలా ఉంటుందన్నారు. గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావాల్గరీ గోపాల్ రెడ్డి, పూడూరు సత్తయ్య, ఎర్ర గోపాల్, బక్క రాములు, కొయ్యడ రాములు, బ్యాగరి విజయ్, తెలుగు రవి, గురతం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులతో మండల పంచాయితీ అధికారి సమావేశం



కల్హేర్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భముగా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కల్హేర్ మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు. వార్డ్ టు వార్డ్ గా రూపొందిన ఓటర్ లిస్టో ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు పేర్ల నమోదులో పొరపాట్లు ఉంటే అభ్యంతరం తెలుపవచ్చు ఎన్నికల జాబితాలో ఒక వాడుకు సంబంధించిన ఓటరు వేరే వార్డులో ఉంటే అభ్యంతరాలను సరిదించడానికి అధికారులు సహాయం తీసుకోగలరు బూత్ లెవెల్ ఆఫీసర్లను సంప్రదించి తమ సమస్యలను తెలుపగలరు. మాజీ జడ్పీటీసీ బీఆర్ఎస్ నాయకుడు నరసింహ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి తదితర పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులది






-అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందిన చూడాలి
-అక్రమ ఎర్ర రాయి మైనింగ్ నిలిపివేయాలి
-ప్రభుత్వానికి చెడ్డ పేరు
-రాకుండా అధికారం పని చేయాలి
-జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కర్ ,రఘునందన్ రావు

సంగారెడ్డి , సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు అన్నారు. జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కో చైర్మన్ రఘునందన్ రావు, కన్వీనర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి ,జహీరాబాద్ ఎమ్మెల్యేలు , కె.మాణిక్యరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాలకు పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు తో అధికారుల బాధ్యత గా, సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్రంలోనే ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. బిహెచ్ఎల్ లింగంపల్లి నుండి జహీరాబాద్ వరకు సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వరకు జాతీయ రహదారి అనుకొని జిల్లా విస్తరించి ఉండటంతో భవిష్యత్తులో జిల్లా పారిశ్రామిక పరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమ్జ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఎంపిక చేసి నందున జహీరాబాద్ నారాయణఖేడ్ ప్రాంతాలు భవిష్యత్తులో పారిశ్రామిక పరంగా మరింత అభివృద్ధి చెంది అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకం కొన్ని చోట్ల సహకార సంఘాల సీఈఓ నిర్లక్ష్యం మూలంగా అర్హులైన రైతులకు రుణమాఫీ అందలేకుండా పోయిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని చైర్మన్, కో చైర్మన్ లు ఆదేశించారు. జహీరాబాద్ ప్రాంతంలో ఎర్రరాయి ఎలాంటి మైనింగ్ లేకుండా టన్నులకొద్దీ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఎమ్మెల్యే మాణిక్యరావు దిశ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే అనుమతులు లేకుండా లాటరైట్ (ఎర్ర రాయి) తవ్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్ కి సూచించారు.



ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలను అధికారులు అన్వేషించాలని ఎంపి సురేష్ షట్కర్ అధికారులకు సూచించారు. అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ప్రజల కనీసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎంపీ సురేష్ శెట్కర్ ఆదేశించారు. కో-ఆపరేటివ్ సొసైటీసు బ్యాంకర్స్ 2 లక్షల లోపు లిస్టు వివరాలు అందించాలన్నారు. రైతుల రుణమాఫీ కోసం ప్రభుత్వం దగ్గర 13 వేల కోట్లు సిద్ధం ఉన్నాయన్నారు జహీరాబాద్ మండలం మల్చల్మ గ్రామంలో పాత పాఠశాల స్థానంలో కొత్త పాఠశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలోని మైనింగ్ ఏరియాలను గుర్తించి , పోలీస్ రెవెన్యూ విఆర్వోలు బృందంగా ఏర్పడి అక్రమ మైనింగ్ లను అరికట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎర్ర రాయి తవ్వకాలపై నిఘా ఉంచాలని అక్రమంగా మైనింగ్ కు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లకు మైనింగ్ అధికారులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు పబ్లిక్ టాయిలెట్లు వాటి వాటి స్థితిగతులు రిపోర్ట్ తయారుచేసి చేయాలన్నారు మార్కెట్ల వద్ద పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో టాయిలెట్స్ కి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ చేనేత ను ప్రోత్సహించడానికి పాఠశాలలకు సరఫరా చేసే దుప్పట్లు యూనిఫాంల క్లాత్ ను చేనేత సహకార సంఘాల ద్వారా సరఫరా చేసి చేనేత కార్మికులకు పని ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీలో అవకతవకలపై అధికారులు తనిఖీ లు నిర్వహించాలన్నారు. రోజువారి కూలీ 300 రూపాయలు వచ్చే విధంగా పని కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీ తొలగించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు మున్సిపాలిటి వారు బేసిల్ సంస్థ తో సాలిడ్ వేస్ట్, తడి చెత్త పొడి చెత్త తో డీజిల్ తయారు చేస్తున్నారని, బేసిల్ సంస్థ తో సంప్రదించి సంగారెడ్డి జిల్లాలో ప్రయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల నుంచి ప్రాణ హాని ఉంది రక్షణ కల్పించండి

**–డీజీపీకి బాధితుడు, అనాథల అధ్యక్షుడు బొక్క వెంకటయ్య విజ్ఞప్తి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**

తన భూమిని కబ్జా చేయడమే కాకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్టు బాధితుడు, అంజలీ తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ గ్రామంలో ఆక్రమదారులు తన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తు తనపైన అనేక సార్లు భౌతిక దాడులకు పాల్పడ్డట్లు తెలిపారు తన భూమి సర్వే నం. 521/ఏ, విస్తీర్ణం 2–33 గుంటలు, సర్వే నం.521/ఏ 4/61 విస్తీర్ణం 25 ప్లస్ 10:35, గుంటలు మొత్తం విస్తీర్ణం 3.28 గుంటల భూమికి కోర్ట్ ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందని, ఓఎస్ నం.466/2022 తన భూమికి మహమ్మాదాబాద్ ఎస్బిఐ బ్యాంక్ లో రూ.1.60 లక్షల అప్పు కూడా ఉందన్నారు. తాను చాలా సార్లు అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లగా అధికారులు వారిపైన కఠిన చెర్యలు తీసుకొని వారిపై కేసులు పెట్టారని తెలిపారు. క్రైం నం.62/2015, క్రైం నం. ఎస్టీసీ 9/2016, క్రైం నం.64/2020, క్రైం నం.118/2020, క్రైం నం.140/2020, క్రైం నం.17/2021 సెక్షన్స్ 323.420.468.506.ఆర్/డబ్ల్యూ 34, క్రైం నం. 177/2022, క్రైం నం. 197/2022, క్రైం నం. 145/2024 తో అక్రమణ దారులపై ఇప్పుడివరకు 9 కేసులు పెట్టినట్లు తెలిపారు. అధికారులు బదిలీ అయితే చాలు కొత్తగా వచ్చిన అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తు వారిని తప్పుదోవా పట్టిస్తారని తెలిపారు. తన భూమికి అనేక సార్లు తహసీల్దార్లు, ఆర్డిఓలు, కలెక్టర్లు, సీసీల్ఏ, సీఎస్ కూడా అనేక సార్లు పోలీస్ పొట్టక్షన్ కోసం లెటర్స్ రాసి ఆక్రమదరులపైన కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేకూర్చాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. తాను పైన తెలిపి అన్నీ ఆఫీస్ ల ముందు డిజిపి ఆఫీస్ లో కూడా శాంతి యుతంగా నిరసన కూడా చేయడం జరిగిందన్నారు. ఐనా అక్రమదారులు తనను చాలా రోజుల నుండి ఇబంధులకు చేస్తున్నారని అన్నారు. గత కలెక్టర్ వెంకట్రావు, మహబూబ్ నగర్ ఎస్పీతో మాట్లాడి స్పెషల్ గా ఎస్.హెచ్.వో తహసీల్దార్, ఆర్.డి.ఓ, ఏడీ సర్వే ల్యాండ్స్ రికార్డు(4) డూప్యూటీ ఇన్స్పెక్టర్స్(8) సర్వేయర్స్ మొత్తం టీమ్స్ ని పంపించి మొత్తం సర్వే చేసి క్లియర్ చేసి పంచనామా చేసి హద్దు రాళ్లు పతి ఇచ్చినారు దాదాపు(10) సార్లు క్లియర్ చేసి ఇచ్చారని అన్నారు. మళ్ళీ ఈ మధ్యలో పోలీస్, రెవిన్యూ అధికాలు మారడం వల్ల వారు మళ్ళీ కొత్తగా



ఆక్రమణదారులు తమకు పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి సపోర్ట్ వున్నదని, తాను భూమి వద్దకు వస్తే చంపేస్తాం అంటూ దౌర్జన్యంగా కోర్ట్ ఆదేశాలని దిక్కరిస్తూనారని ఆరోపించారు. తాము ఎమ్మెల్యే నుండి అధికారులు ఫోన్ చేయిస్తున్నామని తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. గతంలో 30 మంది గ్రామ పెద్దల ముందు, డిప్యూటీ ఇన్స్ పెక్టర్, సర్వేయర్ మహబూబ్ నగర్ అందరి ముందు కూడా తనపైన దాడులు చేసి త్రివ్రంగా కొట్టారని అన్నారు. అయినా వారిపైన కేసు కూడా పెట్టలేదన్నారు. ఆక్రమదారులు తమకు ఎమ్మెల్యే, కొందరు పోలీస్ అధికారులు సపోర్ట్ వున్నదంటూ దౌర్జన్యం చేస్తు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కావున ఎమ్మెల్యే ఆక్రమదారుల వల్ల కొందరు పోలీస్ అధికారులవల్ల తనకు ప్రాణహాని వున్నదని, తనకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైన ఎలాంటి ఘటన జరిగినా విరిదే పూర్తి బాధ్యత అన్నారు. సీఎం, సీస్, డిజిపి లు వెంటనే స్పెషల్ గా స్పందించి తనకు ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా తన భూమి వద్దకు మళ్ళీ ఎప్పుడు ఎవరూ రాకుండా కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేసి ఆదుకోవాలన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధులు సింగిరెడ్డి మాధవ రెడ్డి వర్ధంతి సభ



**ఉప్పల్ 19 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ ఉద్యమకారులు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం ఈరోజు మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని మాధవరెడ్డి చౌరస్తా ఉన్న వారి విగ్రహం వద్ద మాధవ రెడ్డి కుమారుడు,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ కూకట్ పల్లి,ఉప్పల్ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్,బండి రమేష్,మందుమల పరమేశ్వర రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,వేముల మహేష్ గౌడ్ ,వీరితో పాటు తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ 4 వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి



మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్,చీరాల యాదగిరి,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్రబోయిన రామచంద్రర్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మిర్యాలకర్ సాయి కుమార్, ,మరియు జిల్లాలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు,పలువురు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పాల్గొని మాధవ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడారు.

# ఓటరు జాబితాలో నమోదైన సమస్యలు పరిష్కరించాలి

**– మాజీ వార్డు సభ్యులు, బీజేవైఎం మండల అధ్యక్షులు బి. నాగరాజు**

**– పంచాయతీ కార్యదర్శి తిరుపతత్యకు వినతి అందజేత**



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

ఓటరు జాబితాలోని అక్కడక్కడ నమోదైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని స్థానిక యాచారం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యకు మాజీ వార్డు సభ్యులు, బీజేవైఎం మండల అధ్యక్షులు భూతరాజు నాగరాజు వినతి అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఓటరు జాబితాలో సమస్యలు ఉండడంతో వార్డుల వారీగా వాటిని పరిశీలించి తద్వారా ఓటర్లందరినీ గుర్తించి జియోగ్రాఫికల్ జతపరిచి ఓటర్ల అభిప్రాయాలను సేకరించి జాబితాను సవరించాలని వినతిలో కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో కేశమోని మనోజ్ గౌడ్ ఉన్నారు.

# ఓటర్ల జాబితా అవకతవకలపై అధికారులకు వినతి

**-వినతి అందజేసిన మండల సిపిఎం పార్టీ నాయకులు**

**-వార్డుల వారీగా మార్పులు చేర్పులను సరిచేయాలి**




**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

ఓటర్ల జాబితా అవకతవకలపై ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డికి, తహసిల్దారు అయ్యప్పకు వినతి అందజేశారు. వారు మాట్లాడుతూ.. మండలంలోని అనేక గ్రామాల్లో ఓటరు జాబితాల్లో తప్పులను గుర్తించామని ప్రధానంగా ధర్మన్నగూడలో నూతనంగా రూపొందించిన వార్డుల్లో అనేక అవకతవకలు జరిగాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తమ దృష్టికి తీసుకువచ్చిన మార్పుల చేర్పులను పరిశీలించి సవరించాలని వినతిలో కోరారు. నాయకులు చందు నాయక్, పి రమేష్, డి రాములు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# రేవంత్ రెడ్డికి చంద్రబాబు ఫ్యామిలీ గిఫ్ట్





-తాజాగా కంపెనీ వ్యాపార విస్తరణ ప్రణాళికలోతెలంగాణలో పెట్టుబడి
-షామీర్‌పేట్‌లో కొత్త ఐస్‌క్రీం తయారీ కేంద్రాన్ని స్థాపించే ప్రయత్నం
-ప్లాంట్ నిర్మాణానికి కంపెనీ రూ.204 కోట్ల పెట్టుబడి.

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి పాల వ్యాపారం ఉన్న సంగతి తెలిసిందే. హెరిటేజ్ బ్రాండ్ పేరుతో ఇప్పటికే దేశవ్యాప్తంగా కంపెనీ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కంపెనీ వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న తెలంగాణలో భారీ పెట్టుబడితో ముందుకొచ్చింది. ఈ క్రమంలో హెరిటేజ్ కంపెనీ తెలంగాణలోని షామీర్‌పేట్‌లో కొత్త ఐస్‌క్రీం తయారీ కేంద్రాన్ని స్థాపించే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే ఈ ప్రణాళికను కంపెనీ బోర్డు ఆమోదించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ప్రకటించింది. కొత్త ఐస్ క్రీం ప్లాంట్ నిర్మాణానికి కంపెనీ దాదాపు రూ.204 కోట్లను వెచ్చించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ప్రాంతీయడిమాండ్‌కు అనుగుణంగా కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించే లక్ష్యంలో భాగంగా ఈ నిర్ణయం వచ్చిందని తెలుస్తోంది. ఈ తయారీ యూనిట్ వచ్చే ఏడాది నవంబర్ నాటికి అందుబాటులోకి రానుందని సమాచారం. హెరిటేజ్ సంస్థ ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లటానికి అంతర్గతంగా సేకరించిన నిధులతో పాటు రుణాన్ని వినియోగించుకొనే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం కంపెనీ పాలు,పాల ఉత్పత్తులు, రెన్యూవబుల్ ఎనర్జీ, పశువుల మేతలకు సంబంధించిన వివిధ వ్యాపారాలను నిర్వహిస్తోంది. కంపెనీ కొత్తగా విస్తరణ ప్రణాళికలను ప్రకటించినప్పటికీ మార్కెట్లో ట్రేడర్ల నుంచి దీనికి సానుకూలత కనిపించలేదు.వరుసగా మూడోరోజు సైతం హెరిటేజ్ స్టాక్ నష్టాల్లోనే తన ప్రయాణాన్ని ముగించింది. ఈ క్రమంలోనేడు ఎన్ఎస్ఈలో స్టాక్ 1.47 శాతం నష్టంతో రూ.570.15 రేటు వద్ద ప్రయాణాన్ని ముగించింది. డెయిరీ విభాగంలో కంపెనీ పాలు, పాల ఉత్పత్తులు, ఐస్ క్రీమ్స్, ఫ్రోజెన్ డెజర్ట్స్ వంటి విభిన్న ఉత్పత్తులను విక్రయిస్తోంది. Select Language వార్తలు క్లాస్‌రూం పర్సనల్ ఫైనాన్స్ క్రిప్టో కరెన్సీ మ్యూచువల్ ఫండ్స్ ఎంఎస్ఎంఈ కంపెనీ బంగారం ధర కరెన్సీ బ్యాంకింగ్ పెట్రోల్ ప్రైస్ DOWNLOAD APPINSTALL Notifications Get Updates Get notified about market trends, financial advice, and investment tips సెన్సెక్స్ 83,184.80 0.29% నిఫ్టీ 25,415.80 0.15% బంగారం ? 6,825 /gm సిల్వర్ ? 96,000/kg పెట్రోల్ ? 107.41 డీజిల్ ? 95.65 USD ? 83.65 వార్తలు Telangana News: రేవంత్ రెడ్డికి చంద్రబాబు ఫ్యామిలీ గిఫ్ట్..!! రూ.200 కోట్లకు పైగా.. By Mamidi Ayyappa Updated: Thursday, September 19, 2024, 17:23




[IST] Heritage Stock: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి పాల వ్యాపారం ఉన్న సంగతి తెలిసిందే. హెరిటేజ్ బ్రాండ్ పేరుతో ఇప్పటికే దేశవ్యాప్తంగా కంపెనీ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కంపెనీ వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న తెలంగాణలో భారీ పెట్టుబడితో ముందుకొచ్చింది. ఈ క్రమంలో హెరిటేజ్ కంపెనీ తెలంగాణలోని షామీర్‌పేట్‌లో కొత్త ఐస్‌క్రీం తయారీ కేంద్రాన్ని స్థాపించాలని చూస్తోంది. ఇప్పటికే ఈ ప్రణాళికను కంపెనీ బోర్డు ఆమోదించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ప్రకటించింది. కొత్త ఐస్ క్రీం ప్లాంట్ నిర్మాణానికి కంపెనీ దాదాపు రూ.204 కోట్లను వెచ్చించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ప్రాంతీయ డిమాండ్‌కు అనుగుణంగా కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించే లక్ష్యంలో భాగంగా ఈ నిర్ణయం వచ్చిందని తెలుస్తోంది. ఈ తయారీ యూనిట్ వచ్చే ఏడాది నవంబర్ నాటికి అందుబాటులోకి రానుందని సమాచారం. హెరిటేజ్ సంస్థ ఈ ప్రాజెక్టుముందుకు తీసుకెళ్లటానికి అంతర్గతంగా సేకరించిన నిధులతో పాటు రుణాన్ని వినియోగించుకునే ప్రస్తుతం కంపెనీ పాలు,పాల ఉత్పత్తులు, రెన్యూవబుల్ ఎనర్జీ, పశువుల మేతలకు సంబంధించిన వివిధ వ్యాపారాలను నిర్వహిస్తోంది. కంపెనీ కొత్తగా విస్తరణ ప్రణాళికలను ప్రకటించినప్పటికీ మార్కెట్లో ట్రేడర్ల నుంచి దీనికి సానుకూలత కనిపించలేదు.వరుసగా మూడోరోజు సైతం హెరిటేజ్ స్టాక్ నష్టాల్లోనే తన ప్రయాణాన్ని ముగించింది. ఈ క్రమంలో నేడు ఎన్ఎస్ఈలో స్టాక్ 1.47 శాతం నష్టంతో రూ.570.15 రేటు వద్ద ప్రయాణాన్ని ముగించింది. డెయిరీ విభాగంలో కంపెనీ పాలు, పాల ఉత్పత్తులు, ఐస్ క్రీమ్స్, ఫ్రోజెన్ డెజర్ట్స్ వంటి విభిన్న ఉత్పత్తులను విక్రయిస్తోంది. నవంబర్ 1996లో హెరిటేజ్ ఫుడ్స్ పబ్లిక్ కంపెనీగా మారింది. హెరిటేజ్ ఫుడ్స్ దక్షిణ భారతదేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రంగ డెయిరీ సంస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. కంపెనీ తన పాల ఉత్పత్తులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, ఎన్సీఆర్ ఢిల్లీ, హర్యానా,రాజస్థాన్, ఉత్తరాఖండ్,ఉత్తరప్రదేశ్ మార్కెట్ల లో విక్రయిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని రూ.16.74 కోట్లుగా నమోదు చేసింది. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర లాభం రూ.58.43 కోట్లకు పెరిగింది. ఎఫ్ వై 25 మొదటి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 11.8% పెరిగి రూ.1,032.67 కోట్లకు చేరుకుంది. తెలంగాణలో కొత్త ఐస్‌క్రీం సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు హెరిటేజ్ ఫుడ్స్ బోర్డు ఓకే చేయటం సానుకూలమైన అంశంగా భావించినప్పటికీ మార్కెట్లో ఆ ప్రభావం కన్పిస్తున్నట్లు తెలుస్తోంది.

## పట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ వేడుకలు




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం హిందీ దివస్ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక అధ్యక్షతన, హిందీ విభాగాధిపతి డాక్టర్ కే.మాధవి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ హిందీ దివస్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ మల్కాజిగిరి కళాశాల నుండి విచ్చేశారు. ఆయన తన ప్రసంగంలో హిందీ విశిష్టతను, హిందీతో ఎన్నో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సవివరంగా తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ హిందీలో పాటలు పాడు అలరించారు. హిందీ భాష భావాభివ్యక్తీకరణకు సులభమైన మాధ్యమంగా ఉంటుందని కామర్స్ విభాగాధిపతి ఎన్.సురేష్ హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు మనోజ్ఞ, అమిత్, సాత్విక్, సందీప్ ప్రసంగించగా ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ రచన, సురేఖ, కరుణ, డాక్టర్ నీలిమ, డాక్టర్ పవన్, డాక్టర్ రాకేష్ భవాని, డాక్టర్ రవి కుమార్, నర్సింగ్ రావు, డాక్టర్ శంకర్, కృష్ణ, డాక్టర్ రమేష్, డాక్టర్ డివి రావు, నరేందర్ రెడ్డి, అధ్యాపకేతర బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

-ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి:



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ) :

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని కొంగరకలాన్ 8 వ వార్డులో జనరల్ మున్సిపల్ నిధుల నుండి రూ.6 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులను ఆయన స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల రూపకల్పనలో ఎటువంటి లోటు లేకుండా చూస్తున్నామని అన్నారు. రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధిలో ఎక్కడ కూడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగల్ల మహేందర్, కమీషనర్ బాలకృష్ణ, గ్రామస్తులు విష్ణు గౌడ్, రవీందర్ ముదిరాజ్, భిక్షపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నరహరి, శ్రీకాంత్, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపే తెలంగాణ కేబినెట్ భేటీ!



**-కీలక నిర్ణయాలివే!**
**-పంటనష్టం సాయం,కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం**
**-కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు కేబినెట్ చర్చ**
**-ఆరోగ్య భీమా,రేషన్ కార్డులు,రైతుల భరోసాపథకం తదితర అంశాలు.**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

సెప్టెంబర్19 సాయంత్రం 4 గంటలకు రాష్ట్రసచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటి జరగనుంది.ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా పంట నష్టం సాయం, కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం, కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలియజేయనున్నట్లు సమాచారం. మంత్రివర్గ సమావేశంలో ఇటీవల భారీ వర్షాలు, వరదలకు సంబంధించి ప్రధాన చర్చ జరిగే అవకాశముంది. ముఖ్యంగా పంట నష్టం కారణంగా ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో జరిగిన నష్టానికి ఆర్థిక సహాయం అందించడంపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. భారీ వర్షాల వల్ల రైతులకు జరిగిన నష్టానికి ఈ సాయం ముఖ్యంగా దోహదపడనుంది అదే విధంగా, కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని కేబినెట్ ఆమోదించనుంది. ప్రస్తుత ఆర్వోఆర్ చట్టాన్ని రద్దు చేసి, కొత్త చట్టం ప్రవేశపెట్టే దిశగా ఈ సమావేశం కీలకంగా ఉండనుంది. అలాగే,విద్య,వ్యవసాయ కమిషన్లకు చట్టబద్ధత ఇవ్వనుంది.వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గా కోదండరెడ్డి,విద్యా కమిషన్ ఛైర్మన్‌గా ఆకునూరి మురళి నియామకానికి కేబినెట్ ఆమోదం తెలపనుంది.తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాప్ రెడ్డి, కోఠిలోని ఉస్మానియామహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేర్లను కేబినెట్ ఖరారు చేయనుంది. వీటితోపాటు ఆరోగ్య భీమా, రేషన్ కార్డులు, గ్రామ పంచాయతీలు ప్రభుత్వం పేదలందరికీ ఆరోగ్య బీమా అందించాలన్న ప్రతిపాదనపై కూడా కేబినెట్‌లోనిర్ణయం తీసుకోనున్నారు సీఎంఆర్ఎఫ్ నిధులభారీ వ్యయాన్ని తగ్గించడానికి ఈనిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలపై కేబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసింది. దీనిని చర్చించి ఆమోదం తెలపనుంది.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త గ్రామ పంచాయతీ ల ఏర్పాటుకు సంబంధించి 200 కొత్త పంచాయతీ లు ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. మరోవైపు ప్రతిపక్షాలు కేబినెట్ సమావేశంపై తీవ్ర విమర్శలు చేస్తుండగా, హామీల అమలుపై చర్చ జరగనుంది. వర్షాకాలం ముగిసిన నేపథ్యంలో, రైతుల భరోసా పథకం అమలు కావడంపై కూడా కేబినెట్ చర్చ జరిగే అవకాశం ఉంది. మంత్రి మండలి సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలపై పూర్తి స్పష్టత రానుంది.

# తెలంగాణలో దసరా పండుగ సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**-అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు సెలవులు**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా దసరా పండగ సెలవులను ప్రకటించింది. రాష్ట్రంలోని స్కూల్స్, కాలేజీలకు దసరా సెలవులను ప్రకటిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దసరా పండగ నేపథ్యంలో మొత్తం 13 రోజుల పాటు సెలవులను డిక్లేర్? చేసింది తెలంగాణ ప్రభుత్వం.అక్టోబర్ 2వ తేదీ(బుధవారం) నుంచి 14వ తేదీ(సోమవారం) వరకు సెలవులుగా ప్రకటించింది.అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతితో సెలవులు మొదలు కానున్నట్లు పేర్కొంది. ఆ తర్వాత నుంచి బతుకమ్మ, దసరా సెలవులు ఉంటాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అక్టోబర్ 1వ తేదీ నుంచి దసరా సెలవులు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ఇక జూనియర్?కాలేజీల విషయానికి వస్తే అక్టోబర్?6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సెలవులు ప్రకటించింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి)



కేశంపేట గ్రామానికి చెందిన గడ్డల రాములు మృతి చెందిన విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ గుండ్రాతి రమణ గౌడ్ 5000 రూపాయలు రతన్ ప్రింటర్ పవన్ రెడ్డి 3000 రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పాండుగౌడ్ పిల్లి అమరేష్ గంజాయి దశరథం పోలేమోని సతీష్ ఉడుత హరికృష్ణ బైకనీ శేఖర్ పిల్లి రాజు భోగ మల్లేష్ మంగలి నందు గంజాయి కృష్ణయ్య కుక్కల యాదయ్య రొయ్యల అంజయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# శామీర్ పేట మహిళ డిగ్రీ గురుకుల కళాశాల తెలుగు అధ్యాపకురాలకు డాక్టరేట్

శామీర్ పేట్ , సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలకు డాక్టరేట్ ప్రకటించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట)లో తెలుగు అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న వి. స్రవంతికి 'తెలంగాణ దాస సాహిత్యం' అనే అంశం పైన పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం డాక్టరటును ప్రకటించినట్లు చెప్పారు. ఉస్మానియా తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఉండేటి స్రవంతి తెలంగాణ రాష్ట్రం లో భక్తి సంప్రదాయం లో రచనలు చేసిన కీర్తనాకారులైన రామదాసు, రాకమచర్ల వెంకట దాసు, వేపూరు హనుమద్దాసు, ఈగ బుచ్చి దాసు, మన్నెంకొండ హనుమద్దాసు, దున్నఇద్దాసు మొదలగు వందకు పైగా దాస కవుల సాహిత్యం పైన పరిశోధన చేశారని, ఇందుకుగాను స్రవంతికి డాక్టరేట్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్రవంతికి కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

**-వ్యాపార విద్యను సులభతరం చేయడానికి కొత్త అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్**



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):

బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం కొత్త-వయస్సు క్యాంపస్,వ్యవస్థాపక విద్యపై దృష్టి సారించింది, ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భవిష్యత్ వ్యవస్థాపకులకు సౌకర్యాలు కల్పించడానికి దాని 3 సంవత్సరాల ప్రోగ్రామ్,వారి క్యాంపస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది.విద్యార్థి-కేంద్రీకృత మరియు ఫలితం-ఆధారిత కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా విభిన్న అభ్యాస ట్రాక్‌లను కలిగి ఉంది.వ్యాపారం,టెక్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఈ ప్రోగ్రామ్ టెక్ పార్క్‌లో ఉన్న సరికొత్త క్యాంపస్‌లో అందించబడుతుంది, దానితో పాటు ఆన్-క్యాంపస్,రెసిడెన్షియల్,బ్లెండెడ్ లెర్నింగ్ ఫార్మాట్.ఈ కార్యక్రమం,క్యాంపస్ ప్రారంభం గురించి తన ఆలోచనలను తెలియజేశారు, "తదుపరి తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం ద్వారా దేశంలో సమగ్ర వ్యాపార విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా దీర్ఘకాలిక దృష్టి. బహుముఖ బోధన, ఆచరణాత్మక,వాస్తవ-ప్రపంచ అంతర్దృష్టి ద్వారా,మా లక్ష్యం భారతీయ గ్రాడ్యుయేట్‌లను వారి కెరీర్ లక్ష్యాలతో సమలేఖనం చేయడం,వ్యవస్థాపకత,అభివృద్ధి చెందుతున్న వృత్తిపరమైన మార్గాలను ప్రోత్సహించడానికి వారికి సౌకర్యాలు కల్పించడం -సెంచరీ స్కిల్ సెట్‌లు, ఐడియా పిచింగ్ మరియు బిజినెస్ ప్లాన్ పోటీలతో సహా, కొత్త వెంచర్‌లకు మార్గం సుగమం చేస్తుంది."